

# పేకాట జోరు...

# జనం బేజారు...

### తర్లుపాడు మండలంలో జోరుగా పేకాట శిబిరాలు
### చేతులు మారుతున్న లక్షల రూపాయలు
### పోలీసులు చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు



**తర్లుపాడు పెన్ పవర్ జులై 27**

ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలం లో పేకాట శిబిరాల నిర్వహ ణ జోరుగా సాగుతోంది. మాఫియా స్థాయిలో తయారైన నిర్వాహకులపై పోలీసులు చర్యలు చేపట్టకపోవడంతో వారు శిబిరాలు నిర్వహిస్తున్నారు. పట్టుబడకుండా చాకచక్యంగా అడ్డాలు మారుస్తూ ఆట సాగిస్తున్నారు. పక్కా నిఘా తో వీరి ఆట కట్టించాల్సిన పోలీసులు, నిఘావర్గాలు, ఉన్నతాధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తుండడం వీరికి కలిసొస్తుంది. రోజుకు ఓ చోట పేకాట శిబిరం నిర్వహిస్తున్నారు.లక్షల రూపాయలు చేతులు మారుతూ సాగుతున్న ఈ జూదంలో కొందరి జీవితాలు తలకిందులు అవుతున్నాయి. మండలంలోని తుమ్మలచెరువు, చెన్నారెడ్డిపల్లి, బుడ్డపల్లె తదితర గ్రామాల్లోని పంట పొలాలు, ముళ్ళ పొదలు,శివారు ప్రాంతాలలో పేకాట శిబిరాలు కొనసాగిస్తున్న ట్టు సమాచారం. వారికి కొందరు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**రహస్యంగా స్థావరాలు**

స్థావరం పేరును జూదరులకు వాట్సప్ ద్వారా నిర్వాహకులు సమాచారమందిస్తున్నరు. 10 మందివరకు ఆడేందుకు సుముఖత వ్యక్తం చేస్తే, ఆ రోజు ఏ ప్రాంతంలో ఆటకు అనుకూలమైన పరిస్థితి ఉంటుందో కొందరి నుండి సమాచారం తీసుకొని వాట్స్‌పలలో మెస్సేజ్‌లు పెడుతున్నారు. పేకాట ఆడదల్చుకున్న వ్యక్తుల నుంచి కొంత డబ్బును ముందుగానే నిర్వాహకులు డిపాజిట్ చేయించుకుంటారు. ఆ తర్వాత వారందరినీ కామన్ పాయింట్ వద్దకు రప్పించి అక్కడి నుంచి పేకాట నిర్వాహకులే సమకూర్చే ప్రత్యేకవాహనాల్లో శిబిరాలకు తరలిస్తారు. ఉదయం 9 గంటల నుంచి 11 గంటల్లోపు శిబిరాల వద్దకు జూదరులను తరలించి చీకటి పడే వరకు ఆటను ఆడిస్తారు. ఆట ముగిసిన తర్వాత ఎక్కడి వారిని అక్కడికి పంపిస్తారు. నగదును ఫోన్‌పే, గూగుల్‌పేతో పాటు మనీట్రాన్స్‌ఫర్ ద్వారా ఒక్క రోజులోనే లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని సమాచారం. మొత్తం ఆటల్లో 3నుంచి 5శాతం నిర్వాహకులు కమీషన్ తీసుకుంటున్నారు. ఒక్క రోజు ఆట ఆడిస్తే లక్షకు పైగా ఆదాయం వస్తోందని, అందులో సహకరించిన వారికి సగం వరకు ఇచ్చి, మిగిలిన మొత్తా న్ని నిర్వాహకులు జేబులో వేసుకుంటున్నట్లు తెలిసింది. ఒక్కరోజు ఒక ప్రాంతంలో శిబిరం నిర్వహి స్తే, మళ్లీ మరునాడు ఇంకో ప్రాంతానికి శిబిరాన్ని మారుస్తున్నారని, దీంతో నిఘావర్గాలకు సమాచారం అందకుండా జాగ్రత్త పడుతున్నారని సమాచారం. మండలంలో ఏదో ఒక చోట నిత్యం ఈ శిబిరం ఒక్కటైనా కొనసాగుతోందని, మండలంలోని కొంత మందితోపాటు మార్కాపురం, ఇతర ప్రాంతాల నుంచి స్థావరాలకు వచ్చి లక్షలాది రూపాయలు పోగొట్టుకొని వెళ్తున్నారని స్థానికులు చెబుతు న్నారు. ఇంత విచ్చలవిడిగా పేకాట సాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. పేకాట శిబిరాలపై పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలని, వీటి నిర్వహణను కట్టడిచేయాలని కోరుతున్నారు.

**అడ్డాలు మారుస్తూ..:** మండలానికి చెందిన కొందరు పేకాట శిబిరాలను యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు. కొందరిని మచ్చికచేసుకొని ఈ దందాకు దిగితున్నారని సమాచారం. మండలంలో ఒక్క రోజులో పది లక్షలకు పైగా పందేలు నడుస్తాయని, ఈ ఆటల్లో నిర్వాహకులకు 3 నుంచి 5 శాతం వరకు కమీషన్ ముడుతోందని సమాచారం. ఈ కమీ షన్లలో స్థావరాల నిర్వహణకు తోడ్పడ్డ వారికి కొంత ముట్టజెబుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇతర ప్రాంతాలకు చెందిన పేకాట రాయుళ్లతో టచ్‌లో ఉంటూ ఈ జూదాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిసింది.

పెన్ పవర్ ప్రకాశం

### ఎమ్మెల్యే ఏలూరి కృషితో

# కొమ్మమూరు పనులు

### కోట్లాది రూపాయల వ్యయంతో కాలువలు ఆధునికరణ
### నూతన షట్టర్ల నిర్మాణం, గుర్రపు డెక్క తొలగింపు
### హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు







**రిపోర్టర్ ఇంకొల్లు, పెన్ పవర్ జూలై 27**

కృష్ణా వెస్ట్రన్ డెల్టా పరిధిలోని చివరి ఆయకట్టు ఉన్నా పర్చూరు నియోజక వర్గం లోని కొమ్మమూరు కాలువ ఆధునీకరణ పనులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషితో పరుగులు తీస్తున్నాయి. పర్చూరు నియోజకవర్గం ధాన్యగార మండలాలైన కారంపోడు, పర్చూరు, చిన్న గంజాం మండలలోని చివరి ఆయకట్టు భూములు సుమారు 40 కిలోమీటర్ల ప్రవహించి భూములను సస్యశ్యామలం చేస్తుంది. దశాబ్దాలు తరబడి ప్రధాన కాలువలకు వాటి ఉపకాలవలకు ఎలాంటి మరమతులు లేకపోవడంతో నీరు చివరి భూములకు అందడం లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సుమారు మూడు కోట్ల రూపాయల వ్యయంతో కాలువలు ఆధునికరణ పనులు చేపట్టి చివరి ఆయకట్టు రైతుకు నీరు అందించేలా కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తుంది. చిన్నగంజాం మండలంలో దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోక శిథిలావస్థకు చేరిన రాజు బంగారు పాలెం హెడ్ స్లోయిస్(సంతరావూరు) వద్ద రూపాయలు 90 లక్షలతో పునర్నిర్మాణానికి నూతన షట్టర్లు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఉప్పుగుండూరు ప్రాంతంలో ఐదు లక్షలతో నూతన షట్టర్లు, అలాగే కొమ్మమూరు మెయిన్ కెనాల్ లో గుర్రపు డెక్క జంగిల్ తొలగింపునకు రూ. మూడు కోట్ల మంజూరు చేయడం జరిగింది. సాగునీటి సంఘం ఆధ్వర్యంలో కొమ్మమూరు కాలువ 81 కిలోమీటర్ల నుంచి 112 వరకు జంగిల్ క్లియరెన్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కాలువలు ఆధునికరణ పనులతో కొమ్మమూరు కెనాల్ చివర ఆయకట్టు పరిధిలోని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# పేదలకు అండగా నిలుస్తా

### - జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 27**

పేదరికం లేని సమాజమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన పథకం పీ – 4. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన, ముఖ్యమంత్రి ఆశయ సాధనలో భాగంగా వ్యక్తిగ తంగా తాను కూడా పేదలకు అండగా నిలు స్తాను అంటూ జాయిం ట్ కలెక్టర్ ఆర్ గోపా లకృష్ణ ముందుకు వచ్చి ఇటీవల మద్దిపాడు మండలం, మల్లవరం గ్రామంలోని దళితురాలైన గొల్లపాటి మరియమ్మ కుటుంబాన్ని దత్తతు తీసుకుని మల్లవరం గ్రామాన్ని సందర్శించి ఆ కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లో కూర్చుని ప్రత్యేకంగా వారితో మాట్లాడి వారి ఇబ్బందులు, అవసరాలు తెలుసుకోవడం జరిగింది. తన భర్త చనిపోయారని, కుమార్తె , కుమారుడు ఉన్నారని, కూలి పనులు చేసుకునే తమకు సొంత ఇల్లు కూడా లేకపోవడంతో తల్లిదండ్రుల వద్ద ఉంటున్నట్లు మరియమ్మ ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కు వివరించారు. వారి కుటుంబ పరిస్థితిని, ఆర్థిక స్థితిని అడిగి తెలుసుకున్న జాయింట్ కలెక్టర్... వారసత్వంగా వచ్చిన స్థలంలో కట్టుకోవడానికి తక్షణమే ఇల్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అందులో భాగంగానే ఇచ్చిన హామీను నెరవేరుస్తూ ఆదివారం ఉదయం జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల మల్లవరం గ్రామాన్ని సందర్శించి మరియమ్మ ఇంటికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ, ఇంటి నిర్మాణానికి అవసరమైన అదనపు సహాయం కూడా చేస్తానని చెప్పారు. పేదరికం నుంచి మరియమ్మ కుటుంబం బయటపడేలా అవసరమైన సహాయం చేస్తానని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, తహశీల్దార్ ఆదిలక్ష్మి, ఎం పి డి ఓ జ్యోతి, గ్రామ సర్పంచ్ సుబ్బారెడ్డి, హౌసింగ్ శాఖ అధికారులు, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.



# కొండెక్కుతున్న కూరగాయల ధరలు

### ఆందోళన చెందుతున్న పేదలు, నిరుపేదలు.
### సెంచరీ దాటిన కిలో పచ్చిమిర్చి ధర.
### 60 రూపాయలకు పలుకుతున్న కిలో టమోటా.

**కొమరోలు పెన్ పవర్ జూలై 27**

కూరగాయల ధరలు రోజురోజుకు పెరుగుతూ కొండెక్కుతున్నాయి. దీనితో పేదలు, నిరుపేదలు కూరగాయల మార్కెట్ కు వెళ్లాలంటేనే హడలిపోతున్నారు. గత నెల వరకు కూరగాయల ధరలు అదుపులో ఉండేటివి. దీనితో సాధారణ కుటుంబాలు కూడా ఎక్కువ మోతాదులో కూరగాయలు కొని వినియోగించుకునేవారు. అయితే గత 15 రోజులుగా కూరగాయల ధరలు రోజురోజుకు ఆకాశాన్ని అంటుతున్నాయి. కిలో 20 నుంచి 30 రూపాయలుగా పలికిన టమోటా ధర అర్థ సెంచరీని పూర్తిచేసుకుని ప్రస్తుతం కిలో 60 రూపాయలుగా పలుకుతున్నది. ఇక పచ్చిమిర్చి ధర మొన్నటి వరకు వ్యాపారస్తులు విధులలో తిరిగి కిలో 40 రూపాయలు గా విక్రయించారు. అయితే గత వారం రోజులుగా పచ్చిమిర్చి ధర ఏకంగా సెంచరీ పూర్తి చేసుకుని 120 రూపాయలుగా పలుకుతున్నది. దీనితో టమోటా, పచ్చిమిర్చి కొనాలంటేనే పేదలు నిరుపేదలు సాహసించలేకపోతున్నారు. వాటితో పాటు కొమరోలు మార్కెట్లో మిగిలిన కూరగాయల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. ప్రస్తుతం మార్కెట్లో కిలో బీర 60 రూపాయలు ,క్యారెట్ 60 రూపాయలు,,బెండ 40 రూపాయలు ,బంగాళాదుంప ,కాకర కిలో 50 రూపాయలు చొప్పున విక్రయిస్తున్నారు. తక్కువ ధరకు లభించే మటక్కాయల ధర 60 రూపాయలకు చేరింది. ఇక చిక్కుళ్ళు, బీన్స్, దొండ కిలో 60 రూపాయలుగా పలుకుతున్నాయి. మునగ కాడలు పది రూపాయలకు మూడు లేదా నాలుగు చొప్పున విక్రయించేవారు. అయితే ప్రస్తుతము కిలో మునక్కాడలు 120 రూపాయలుగా విక్రయిస్తున్నారు .కూరగాయల ధరలతో పాటు వంట నూనెలు, పప్పు దినుసులు ,ఉల్లిగడ్డలు, తెల్ల గడ్డలు తదితర నిత్యవసర వస్తువుల ధరలు కూడా విపరీతంగా పెరగటంతో పేదలు నిరుపేదలు కడుపునిండా తిండి తినలేక తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా కూరగాయల పంటలు దెబ్బతింటున్నాయని, కూరగాయలు కొనే వారు కూడా ప్రస్తుతం అరకిలో, పావుకిలో చొప్పున కొనుగోలు చేస్తున్నారని కూరగాయల వ్యాపారస్తులు చెబుతున్నారు.



ప్రముఖ వైద్యులు, మాజీ ఎంపిటిసి డా. జేవి బ్రహ్మంకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ జులై 27**

గిద్దలూరు పట్టణంలోని పాండురంగారెడ్డి నగర్ నివాసం ఉంటూ ఆనారోగ్యంతో శనివారం నాడు స్వర్గస్తులైన డా. జేవి బ్రహ్మం (75) మృతి పట్ల గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి విచారం వ్యక్తం చేస్తూ ఆయన భౌతికాయంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. డాక్టర్ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. డాక్టర్ జె వి బ్రహ్మం గిద్దలూరు మండల పరిషత్ లో రెండు మార్లు ఎంపిటిసి గా ఉన్నారు , వారికుటుంభం మొదటినుంచి రాజకీయాల్లో ఉన్నారు . బ్రహ్మం తండ్రి డాక్టర్ జె వి నారాయణ ఎమ్మెల్యే గా పోటీ చేశారు . జెవి బ్రహ్మం కూడా తండ్రి అడుగు జాడలో నడిచి రాజకీయ ప్రవేశం చేసి రెండు మార్లు ఎంపిటిసిగా విజయం పొంది ఆ పదవిని చేపట్టి ప్రజాసేవచేశారు. మరో మారు సర్పంచ్ పదవి కోసం పోటీ పడ్డారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తో పాటు గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, కౌన్సిలర్లు లోక్కు రమేష్, బిల్లా రమేష్, పందీటి రజిని బాబు, గుర్రం దానియేలు, ఉలాపు బాలచెన్నయ్య, అంగం శ్రీను, వేములపాటి చంటి, మానం ప్రభాకర్, చెన్నయ్య, స్థానిక నాయకులు, పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు.

## వీరేపల్లిలో ఉత్సాహంగా సుపరిపాలనలో తొలి అడుగు

### కరపత్రాలతో ఇంటింటికి టీడీపీ నాయకులు







**ఉలవపాడు, పెన్ పవర్, జులై 27**

కూటమి ప్రభుత్వం తన పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో తెలుగుదేశం నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మండలంలో ఉత్సాహంగా కొనసాగుతోంది.; నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి, కూటమి పాలన గురించి వివరిస్తూ, ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నారు. అభివృద్ధి పథకాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు అందజేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మండలంలోని వీరేపల్లి గ్రామ పంచాయితీలో ఆదివారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ పర్యటించారు. రాబోయే నాలుగేళ్లలో ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలను గ్రామస్థులకు వివరించారు.; ప్రభుత్వ పథకాలు అందని లబ్ధిదారులకు, అన్ని పథకాలు అందేలా చూస్తామని హామీఇచ్చారు. అస్తవ్యస్తమైన రాష్ట్రాన్ని చంద్రబాబు గాడిలో పెడుతూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని వారు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో;ఎం.గురవయ్య, .వై.నతానియేల, జీ.సత్యం, టీ.ప్రభాకర్, ఎం.నాయుడు, డీ.నరసింహారావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# నాయనందకరం నలమల్ల అడవులు

### పచ్చని తివాచీ పరిచినట్లుగా నలమల్ల కొండలు -అడవి గుండా వంపుసొంపుల హైవే రోడ్డు అహ్లాదం

### నాటి బ్రిటీష్ దొరలు రైల్వే లైకు నిర్మించిన ఉయ్యాల వంతెన పిల్లర్లు













**గిద్దలూరు పెన్ పవర్ జులై 27**

గిద్దలూరు నుంచి నంద్యాల వెళ్ళేమార్గంలో 23 కిలోమీటర్ల నలమల్ల అడవులు ప్రకృతి శోభను సంతరించుకుని నాయనానందకరంగా ఉన్నాయి. అడవి , కొండలు పచ్చని తివాచీ పరిచినట్లుగా ఆహ్లాదకరమై కనువిందుచేస్తున్నాయి. ఈరహదారిలో రైల్లోగాని , బస్ లోగానే ప్రయాణం చేస్తుంటే నలమల్ల అందచందాలు చూస్తూ మై మరచిపోవాలసిందే. గిద్దలూరు దాటినా తరువాత దిగువ మెట్ట నుండే నలమల్ల అందచందాలు తిలకించవచ్చు. ఈ ఘాట్ రోడ్డు అనంతపురం-గుంటూరు హైవే రోడ్డు. ఈ అటవీ గుండానే గుంటూరు- గుంతకల్ రైల్ మార్గం కూడా ఉంది. రైల్ మార్గంలో రెండు సొరంగ మార్గాలుకుడా ఉన్నాయి. నాటి బ్రిటీష్ దొరలు ఈ అటవీ మార్గం గుండా రైలెమార్గం నిర్మించారు. ఎత్తయిన రెండు కొండలను, లోతైన లోయను అధిగమించేందుకు నాటి రైల్వేశాఖ దొరభావి వంతెనను నిర్మించింది , నాడు ఈవంతెన అప్పట్లో ఏ టెక్నాలజీ లేకుండానే అద్భుతంగా



నిర్మించారు. కేవలం గచ్చు రాతి తో ఎత్తయిన పిల్లర్లు నిర్మించి బ్రిటన్ నుంచి ఉక్కుతో తయారు అయిన వంతెనను ఏర్పాటుచేశారు . నాడు ఈ వంతెనను దొరభావి వంతెన , ఉయ్యాల వంతెన అనికూడా అంటారు. కానీ డబ్లిగ్ కావటంతో ఈ దొరభావి వంతెన తీసేశారు .కానీ నాడు నిర్మించిన పిల్లర్లు మాత్రం చెక్కు చెదరక నాటి తీపిగుర్తులను గుర్తుచేస్తున్నాయి. ఇక రోడ్డు మార్గం లో రోడ్డు వంపుసొంపుల తో వయ్యారంగా సాగుతుంది , రోడ్డు కిరువైపుల పచ్చని చెట్లు గుంపుగా అటు, ఇటు అల్లుకొని ఉండటంతో చల్లని చెట్ల పొదల్లో ప్రయాణం చేసినట్లుగా ఉంటుంది. ఈ ఏడాది మే,జూన్ మాసాల్లో వర్షాలు కురవడంతో అటవీ పచ్చగా చిగురించి పచ్చని తివాచి పర్చినట్లు ఆహ్లాదకరంగా మారింది. కొండగడ్డి పెరిగి ఉండటం , చెట్లన్నీ చిగురించి అటవీ కనువిందు చేస్తుంది. ఈ నలమల్ల అటవీ అందాలను చూచి తీరవాల్సిందే ప్రయాణంలో పక్షుల కిలకిలా రావాలు, కోతుల కిచ కిచలు ఇతర జంతువుల ఘీంకారాలు , ఈలలు వినసొంపుగా ఉంటాయి. ఈ నల్లమల అతివిలో ప్రయాణం ఓ మధురానుభూతి. చూచి తరించాల్సిందే.

## కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధికి ప్రాధాన్యత

### డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, మన్నేపల్లి శ్రీనివాసులు





**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 27**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి అమలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు పేర్కొన్నారు మండలంలోని అరివేముల గ్రామంలో ఆదివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంను పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు గత ఏడాది చేసిన పనులను ప్రజల ముందు ఉంచడంతోపాటు చేయబోతున్న పనులు గురించి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లను 4000 రూపాయలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందని వారు తెలిపారు సూపర్ సిక్స్ హామీలో భాగంగా తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు బడికి పోతే అంతమందికి తల్లికి వందనం వచ్చిందని, ఉచిత గ్యాస్ సిలిండర్లు, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ హామీలను అమలు చేశారని గుర్తు చేశారు అలాగే త్వరలో అన్నదాత సుఖీభవ పథకం కూడా లబ్ధిదారుల అకౌంట్లలో జమ చేస్తారని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తారని పేర్కొన్నారు అనంతరం ప్రజల అభిప్రాయాలను సేకరించి ప్రత్యేక యాప్ లో నమోదు చేశారు ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జి సయ్యద్ రహిమాన్, యూనిట్ ఇన్చార్జి కామనబోయిన వెంకటస్వామి, తెలుగుదేశం పార్టీ నాయకులు గడ్డం సుబ్బారెడ్డి,కలిశెట్టి సత్యం, సోడా తిరుపతిరెడ్డి, మేడిబోయిన బసవయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 3న ఏపీటీఎఫ్ నూతన కౌన్సిల్ సమావేశం

### కరపత్రం ఆవిష్కరించిన శ్రీనివాస వర్మ



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 27**

ఆగస్టు 3న సి యస్ పురం లో జరగనున్న ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ( ఏపీటీఎఫ్) నూతన కౌన్సిల్ సమావేశం కరపత్రాన్ని తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకులు శ్రీనివాస వర్మ చింతపూడి లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయుల హక్కుల కోసం ఎప్పుడూ తమ పార్టీ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, సమావేశాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ సి యస్ పురం నాయకులు షేక్ నాయబ్ రసూల్,, తోట శ్రీనివాసులు, డి సుబ్బరాయుడు, బి శ్రీనివాసులు, సి. హెచ్. చంద్ర శేఖర్, బత్తుల రవీంద్ర, బి శివప్రసాదాచారి, ఎలికా శ్రీనివాసులు, కె చెన్నయ్య, ఎస్ యం షరీఫ్, సయ్యద్ ఖాజా రహంతుల్లా, జి మల్లికార్జున రాజు, ముప్పాళ్ళ ప్రసాద్, జి పుల్లయ్య, బి చిన్న నారాయణ, యన్ గాంధీ, పెంచల నరసయ్య, బి విష్ణు, షేక్ హమ్మద్, మస్తాన్ వలి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణస్వామి ఆలయంలో అభిషేకోత్సవం, గోపూజ,మహా నైవేద్యం







**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 27**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానంలో స్వామివారికి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకోత్సవం, గోపూజ, మహా నైవేద్యం అర్చకుల వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భముగా అర్చకులు మంకాళ ప్రసాద్ శర్మ పంచామృతాలతో స్వామివారి మూల విరాట్ మరియు శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను అభిషేకం పట్టు వస్త్రాలతో పూలమాలలతో అలంకరణ చేసి శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, శ్రీ నారాయణ స్వామి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజంత్రీల మేళతాళాల నడుమ వేదమంత్రాలతో గోశాలలో గోపూజ కార్యక్రమం,ఆలయ ఆవరణం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని మహా నైవేద్యంగా స్వామివారికి సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు భక్తులకు గోత్రనామాలతో ఆశీర్వదించి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు తదుపరి భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాలకు భక్తులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎంఆర్ఎఫ్

- మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి

- 83 మంది లబ్ధిదారులకు రూ.59,25,059 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 27**

రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సి.ఎం.ఆర్.ఎఫ్) నుంచి చేస్తున్న సహాయమే దీనికి నిదర్శనమని ఆయన అన్నారు. ఆదివారం టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలోని తన నివాసంలో 83 మంది లబ్ధిదారులకు రూ.59,25,059 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఆరు ఎల్.ఓ.సి.ల రూపంలో రూ.12,25,000 ఆర్థిక ప్రయోజనం కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులు, వాటికి వడ్డీలు చెల్లించడం తమ ప్రభుత్వానికి ఇబ్బందిగా ఉన్నప్పటికీ వైద్యం కోసం ఖర్చు చేసుకున్న ప్రజలకు సహాయం చేయటానికి ఎల్లవేళలా ముందు ఉంటున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు కొండపి నియోజకవర్గంలో రూ.4.4 కోట్ల ఆర్థిక సహాయం అందించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 400 కోట్ల రూపాయలను ఈ విధంగా ప్రభుత్వం సహాయం చేసిందన్నారు. మరోవైపు వైద్య రంగాన్ని



బలోపేతం చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి చెప్పారు. ప్రభుత్వాసుపత్రులలో సిబ్బందిని నియమించి సౌకర్యాలను మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. గుండెపోటు వచ్చిన వెంటనే స్టెమీ ద్వారా మారుమూల ప్రాంతాల్లోనూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు పెంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చేందుకు ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు.



సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయమే దీనికి నిదర్శనమని అన్నారు.

**పొగాకు రైతులతో చర్చలు...**

స్థానికంగా ఉన్న పలువురు పొగాకు రైతులు కూడా ఈ సందర్భంగా మంత్రిని కలిశారు. పూర్తిస్థాయిలో గిట్టుబాటు ధరకు పొగాకు కొనుగోలు చేసేలా చూడాలని వారు కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ రైతులెవరికీ నష్టం రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

## శ్రీ నారాయణ స్వామి సన్నిధిలో బోయళ్ళ నారాయణరెడ్డి



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 27**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి సన్నిధిలో టిడిపి నాయకులు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయళ్ల నారాయణరెడ్డి దర్శించుకుని పూజలు చేశారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంకాల ప్రసాద్ శర్మ గోత్రనామాలతో పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు పూజా కార్యక్రమంలో తోట రవికుమార్, చీపు శ్రీను, నరేష్ తదితరులు ఉన్నారు

## ప్లాస్టిక్ రహిత పట్టణంగా ఉండేందుకు వ్యాపారస్తులు సహకరించాలి

### చైర్మన్ అబ్దుల్ గఫార్



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జులై 27**

కనిగిరి పురపాలకసంఘం ప్లాస్టిక్ రహత పట్టణంగా ఉండేందుకు వ్యాపారస్తులు, ప్రజలు సహకరించాలని మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. ఆదివారం కనిగిరి పురపాలకసంఘం పరిధిలో ఒంగోలు బస్టాండ్, తీగలగొంది, పామూరు రోడ్డు తదితర ప్రాంతాల్లోని చికెన్, మాంసం దుకాణాలలో ప్లాస్టిక్ కవర్ల గురించి అవగాహన కార్యక్రమమం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలనకై వ్యాపారులు తమ వంతు పాత్ర వహించాలని కోరారు. దుకాణదారులకు ప్లాస్టిక్ కవర్ల వినియోగం వలన కలిగే నష్టాల గురించి అవగాహన కల్గించారు. మునిసిపల్ కమీషనర్ పి కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర - స్వర్ణాధ్ర కార్యక్రమంలో పట్టణంలోని కిరాణ షాపులు, కూరగాయలు, మాంసం దుకాణదారులు ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలను గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ప్లాస్టిక్ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయంగా జౌళి, నార గుడ్డ సంచులను ప్రతిరోజు కూరగాయలు ఇతర సరుకుల కోసం వాడుకుంటూ పర్యావరణహితానికై తోడ్పడాలని సూచించారు. మాంసం దుకాణదారులు ప్లాస్టిక్ కవర్లు బదులు టిఫిన్ భాక్స్ లు తెచ్చుకున్న వారికి కేజి చికెన్ కు 5 రూపాయలు, మటన్ కు 10 రూపాయలు బోర్డులు పెట్టడం అభినందనీయమన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా టిఫిన్ బాక్స్ లలో మాంసం తీసుకెళ్లడం శుభపరిణామని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు వాగిచెర్ల వెంకటేశ్వర్లు, మున్సిపల్, సచివాలయ శానిటరీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

# నాడు అరాచక పాలన... నేడు సంక్షేమంతో లాలన

### ప్రజలకు సుపరిపాలన అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ జులై 27**

గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం దుర్మార్గపు అరాచక పాలన సాగిస్తే నేడు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేస్తూ, సంక్షేమం అబివృద్ధి పాలన సాగిస్తుందని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు రాష్ట్రంలోని ప్రజలకు సుపరిపాలనను అందించడమే కూటమి ప్రభుత్వం



యొక్క లక్ష్యమన్నారు . ఆదివారం ఉదయం గిద్దలూరు మండలం దిగువమెట్ట తాండాలో పర్యటించిన ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని మహిళలకు ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణి చేశారు. మహిళలు, ప్రజలతో మాట్లాడి గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. మహిళలు గ్రామంలోని పలు సమస్యలను ఎమ్మెల్యేకు తెలియచేయగా వాటిని పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ సభలో అశోక్ రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ పాలకులు కళ్ళబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని దివాళా తీయించారని, జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్నీ రంగాల్లో వెనుకబడిందని, రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే ఒక్క కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పించనున్నట్లు తెలిపారు. త్వరలోనే రైతులకు అన్న దాతసుఖీభవ నగదు రైతుల ఖాతాలో జమ కానున్నాయని తెలిపారు. మంచి చేసే ప్రభుత్వా నికి అందరూ అండగా ఉండాలన్నారు. సంక్షోభం లోకూడా సంక్షేమం , అభివృద్ధి , మారోప్రక్క రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టడం , ఏకకాలంలో కూటమి ప్రభుత్వం చేస్తోందని అశోకరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ సభ్యులు పాలుగుళ్ళ ప్రతాప్ రెడ్డి,రిటైర్ డీఎస్పీ బాలాజీ నాయక్, బూత్ ఇంచార్జ్ శ్రీనివాస నాయక్, రంగారావు తదితరులు పాల్గోన్నారు.

## శ్రీ కోట సత్యమాంబాదేవికి ప్రత్యేక పూజలు

**బేస్తవారిపేట,పెన్ పవర్ జూలై 27**

శ్రావణమాసం మొదటి ఆదివారం శ్రీ కోట సత్యమంబాదేవి భక్తులకు ప్రత్యేక అలంకరణలో భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు దర్శనం కల్పించారు. బేస్తవారిపేట మండలం గొట్లమిళ్ళ గ్రామంలో ఉన్న సత్యమంబాదేవినీ అన్ని రకాల పూలమాలలతో ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయానికి భక్తులు భారీగా చేరుకొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. శ్రావణమాసం మొదటి ఆదివారం మహిళలు, పురుషులు ఆలయానికి భారీగా తరలివచ్చి అమ్మవారిని నైవేద్యాలు, బోనాలుసమర్పించారు. మొక్కు మొక్కులు ఉన్నటువంటి భక్తులు అమ్మవారికి కుంకుమ ఎద్దుల బండ్లు కట్టి మేళతాళలతో ఊరేగింపుగా వచ్చి మొక్కుబడులు తీర్చుకున్నారు. దేవస్థాన కమిటీ సభ్యులు రమణస్వామి ఆధ్వర్యంలో శ్రీనివాసులు,వెంగళరావు ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కమిటీ ఆధ్వర్యంలో చర్యలు తీసుకొని అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు



అందజేశారు. మొక్కుబడి ఉన్నటువంటి భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని దర్శించుకునేందుకు కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు,గిద్దలూరు మండల ప్రజలతోపాటు మార్కాపురం మరియు నంద్యాల నుండి భారీగా భక్తులు తరలించారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## సాహిత్య కళా ఉత్సవంలో పాల్గొన్న విజయలక్ష్మి





**పొదిలి, పెన్ పవర్, జూలై 27**

విజయవాడలో ఆదివారం నాడు జరిగిన సాహిత్య కళా ఉత్సవంలో బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత బెల్లంకొండ విజయలక్ష్మి పాల్గొన్నారు అమరావతి ఆర్ట్ ఫౌండేషన్ సమర్పణలో ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత మరియు సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో ఈ సాహిత్య కళా ఉత్సవం జరిగింది విజయవాడలో జరిగిన సాహిత్య కళా ఉత్సవం సాహిత్య అభిమానులకు, కళా ప్రేమికులకు చక్కటి అనుభూతిని కలిగించింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అమరావతి ఫౌండేషన్ చైర్మన్ మరియు బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత బెల్లంకొండ విజయలక్ష్మి చేసిన ప్రసంగం అందరిని ఎంతగానో ఆకట్టుకుంది అలాగే ఆ కళావేదికపై విజయలక్ష్మి మాట్లాడుతూ సాహిత్యానికి తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు అలాగే పలువురు కవులు రచించిన కవితా పుస్తకాలను ఆమె ఆవిష్కరించారు ఈ సాహిత్య కార్యక్రమాన్ని ప్రఖ్యాత సాహితీవేత్త పొట్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో అత్యంత ఆధ్యాత్మికంగా, విజయవంతంగా జరిగింది కాగా ఇక్కడ జరిగిన సాహితి కళ మహోత్సవం కు విజయలక్ష్మి ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ఆశయం: శాసనసభ్యులు ఉగ్ర



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జులై 27**

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ఆశయమని శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక అమరావతి గ్రౌండ్స్ లో 31 మంది లబ్ధిదారులకు రూ. 19,51,670ల విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా శాసనసభ్యులు ఉగ్ర మాట్లాడుతూ పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మన్నేపల్లి కార్తీక్ నాయుడు



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 27**

మండల కేంద్రంలోని ఆర్ఎంఎస్ కళ్యాణ మండపంలో ఐఓసి పెట్రోల్ బంక్ అధినేత పోకల మాలకొండయ్య కుమార్తె మౌనిక రవి కుమార్ ల వివాహం శనివారం రాత్రి జరిగింది ఈ వివాహానికి పంచాయతీ వార్డు మెంబర్ మండల తెలుగు యువత నాయకులు మన్నేపల్లి కార్తీక్ నాయుడు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పొదిలి ఆర్టీసీ డిపోలో డ్రైవర్ పోస్టులకు దరఖాస్తులు

**పొదిలి, పెన్ పవర్, జూలై 27**

పొదిలి ఆర్టీసీ డిపోలో ఆన్ కాల్ డ్రైవర్లుగా పనిచేసేందుకు ఆసక్తిగల డ్రైవర్ల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ వి శంకరరావు చెప్పారు డ్రైవర్లుగా పనిచేసేందుకు ఆసక్తి గలవారు హెవీ లైసెన్స్ కలిగి ఉండాలని, అలాగే హెవీ వెహికిల్ మీద 18 నెలల పాటు అనుభవం కూడా కలిగి ఉండాలన్నారు అటువంటి అర్హతలు ఉన్న, ఆసక్తి కలిగిన డ్రైవర్లు ఈనెల 31వ తేదీ లోపు డ్రైవర్ ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని డిపో మేనేజర్ శంకరరావు కోరారు.



## స్మార్ట్ మీటర్లను అడ్డుకోండి -సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్

**గిద్దలూరు పెన్ పవర్ జులై 27**

సిఐటియు గిద్దలూరు మండల విస్తృత సమావేశం ఆదివారం యుటిఎఫ్ కార్యాలయం నందు జి విశ్రాంతమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ మాట్లాడుతూ ప్రజల పైన విపరీతమైన భారాలు మోపే విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో చేదైన స్మార్ట్ మీటర్లు..నేడు తీపెలా అయ్యాయని ప్రశ్నించారు. సామాన్యులకు షాక్ ఇచ్చి, అదానీకి మేలు చేకూర్చే స్మార్ట్ మీటర్లను ఎక్కడికక్కడ అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 5న ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు .స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలంటూ యువగళం పాదయాత్రలో



చెప్పిన లోకేష్ ఇప్పుడు నోరుమెదపకపోవడం ప్రజల్ని మోసం చేయడమేనన్నారు. ట్రూ అప్ చార్జీలు అదనపు చార్జీలు, స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల బిగింపుతో రానున్న రోజుల్లో విద్యుత్ రంగం మొత్తం అదానీ చేతుల్లోకి వెళుతుందన్నసరు. గృహ, వ్యవసాయ అవసరాలకు విద్యుత్ ను కొని వాడుకోవాల్సిన పరిస్థితి దాపురిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే జరిగితే మరో విద్యుత్ ఉద్యమం తప్పదన్నారు. సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య సిఐటియు మండల కార్యదర్శి బి నరసింహులు వివిధ సంఘాల నాయకులు పి సాయి లక్ష్మి, మేరీ, డి రంగయ్య, పాపయ్య, డి తామస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ చేతిలో వృక్షా హత్యలు

**అభివృద్ధిలో ప్రకృతిని అర్థమార్చిన అధికారులు**

**విద్యుత్ లైన్ల పేరిట చెట్ల నరుకు..**

**తీవ్ర ప్రమాదంలో పర్యావరణం**

**విద్యుత్ శాఖ తీరుపై స్థానికుల ఆగ్రహం**

**పర్యావరణాన్ని హరించే అభివృద్ధి పనులు**









**పుల్లల చెరువు పెన్ పవర్ జూలై 27**

అభివృద్ధి పేరుతో ప్రకృతిపై దాడి కొనసాగుతూనే ఉంది.అభివృద్ధి పేరుతో ప్రకృతిని నిర్వీర్యం చేస్తున్న విద్యుత్ శాఖ, పొలం గట్లపై ఉన్న చెట్లను రైతులు హరిస్తున్నా తీరుపై పుల్లల చెరువు మండల ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని చాపల మడుగు, పీవీ పల్లి, కొత్తూరు గ్రామాల్లో కొత్త విద్యుత్ లైన్ల ఏర్పాటుకు విస్తృతంగా చెట్లు నరికివేయడం తీవ్ర విమర్శలకు దారితీసింది.చెట్ల నరికివేత వల్ల వాతావరణ సమతుల్యతకు భంగం కలుగుతోందని, వన్యప్రాణులకు



ఆశ్రయం కలిగే ప్రకృతి సంపదకు ప్రమాదం ఏర్పడిందని పర్యావరణ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతిని దెబ్బతీయకుండా ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అధికారులు పర్యావరణ అనుమతులపై నిర్లక్ష్యం చూపడం బాధాకరమని స్థానికులు ఆరోపిస్తున్నారు.చెట్లు కోసి విద్యుత్ లైన్ వేసేందుకు ముందు పరిష్కార మార్గాలు చూడకపోవడం బాధాకరం.పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వకుండా, కేవలం అభివృద్ధి పనులకే ప్రాధాన్యం ఇవ్వడం దురదృష్టకరమని పర్యావరణ ప్రేమికులు మండిపడుతున్నారు. విద్యుత్ శాఖ వనరుల విస్తరణతో పాటు ప్రకృతి సమతుల్యతను కూడా కాపాడే విధంగా పనిచేయాలని, దీనిపై ప్రభుత్వం తక్షణ చర్యలు చేసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పొదిలి పంచాయితీ వైకాపా యూత్ అధ్యక్షులుగా షేక్ బాజీ







**పొదిలి, పెన్ పవర్, జూలై 27**

వైయస్సార్సీపి పొదిలి నగర పంచాయతీ యూత్ విభాగపు అధ్యక్షులుగా షేక్ బాజీ నియమితులయ్యారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం నాడు బాజీ గిద్దలూరు మాజీ శాసనసభ్యులు మార్కాపురం వైసిపి సమన్వయకర్త అన్న రాంబాబు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, పొదిలి నగర పంచాయతీ విభాగపు వైకాపా అధ్యక్షులు స్థానికుము శ్రీనివాసరెడ్డి లను కలసి శాలువలు, పూలదండలతో వాళ్లను సత్కరించి, తన కృతజ్ఞతలను తెలియజేశారు ఈ కార్యక్రమంలో బాజీ వెంట పలువురు వైకాపా యూత్ నాయకులు కూడా పాల్గొన్నారు

## అలీనా జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఆకుపాటి




**పామూరు,పెన్ పవర్, జూలై 27**

పామూరు పట్టణ ముస్లిం మైనారిటీ నాయకులు, టిడిపి సీనియర్ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త షేక్ షంషూర్ మనుమరాలు (కుమార్తె బిడ్డ) అలీన జన్మదిన వేడుకలు స్థానిక పువ్వాడి కన్వెన్షన్ హాల్ నందు బంధుమిత్రుల సమక్షంలో వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పలువురు పట్టణ ప్రముఖులు, రాజకీయ పార్టీ నాయకులు, వ్యాపారులు, కుటుంబ సభ్యులు బంధువులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పామూరు పట్టణ రెండవ ఎంపీటీసీ, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ అలీన జన్మదిన వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుపాటి వెంకటేష్, సయ్యద్ హనీఫ్, నీరు కట్టు నాయబ్ రసూల్, షేక్ కాజా రహమతుల్లా, గరికపాటి వెంకట్రావు, ఈనాడు హాజీ, ఇస్మాయిల్, బత్తుల నాగేశ్వరరావు, పత్తు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## క్లౌడ్9 స్నూకర్స్ క్లబ్‌ను ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ జులై 27**

గిద్దలూరు పట్టణం, నరవ రోడ్డులో అంబవరం గ్రామానికి చెందిన కొండా విజయ్ నూతనంగా ఏర్పాటు చేసిన క్లౌడ్ 9 స్నూకర్స్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్నూకర్స్ ఆటను ఆడి ఎమ్మెల్యే సందడి చేశారు. ఈ కార్యక్రమంలో అంబవరం టీడీపీ నాయకులు వీర్ల అల్లూరయ్య, దప్పిలి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు**



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 27**

రాష్ట్రంలో ప్రజలకు సుపరిపాలనను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, బోయళ్ళ నారాయణరెడ్డి అన్నారు మండల కేంద్రంలోని బూత్ నంబర్ 81 లో ఆదివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు సూచనలతో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంను నిర్వహించారు ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందిందని, అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు ఏడాది పాలనలో వృద్ధులకు పింఛన్ 4000 రూపాయలకు పెంపు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మెగా డీఎస్సీ వంటి హామీలు ప్రతిష్టాత్మంగా అమలు చేశారని గుర్తు చేశారు రైతులకు పెట్టుబడి సాయం చేసి అండగా నిలవాలని అన్నదాత సుఖీభవ పథకం త్వరలో అమలు చేస్తారని, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణానికి త్వరలో అమలు చేస్తారని, కూటమి ప్రభుత్వం సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పాలన సాగిస్తుందని, ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని అన్నారు అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని ప్రత్యేక యాప్ లో నమోదు చేశారు ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జి షేక్ రజ్జాబ్ బాషా, టిడిపి నాయకులు దాసరి మల్లికార్జున, రేనాటి వెంకటేశ్వర్లు, పోకల మాలాద్రి, బోయిన మాలకొండయ్య, మాదినేని శ్రీనివాసులు, ఆదినారాయణ, బీ టి రెడ్డి, బోయిన రాయుడు, చీపు శ్రీను, తోట రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ సరఫరా నిలిపివేత

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 27**

విద్యుత్ మరమ్మత్తుల కారణంగా సోమవారం డి 3 సెక్షన్ పరిధిలో చెన్నకేశవమాన్యం, సోనియాగాంధీ నగర్, రెవెన్యూ కాలనీ, ఎన్ టి ఆర్ పార్క్ తదితర ప్రాంతాలలో ఉదయం 10 గం నుండి మధ్యాహ్నం 1 గం వరకు విద్యుత్ మరమ్మత్తుల కారణం గా విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలదని ఒంగోలు టౌన్ డి ఈ ఈ కె వి పాండురంగ రావు తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## మాగుంటను మర్యాదపూర్వకంగా కలిసిన ఆకుపాటి



**పామూరు, పెన్ పవర్,జూలై 27**

సీనియర్ రాజకీయ నాయకులు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మా గుంట శ్రీనివాసులు రెడ్డిని ఒంగోలులోని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే (పూల కుండి) అందజేసిన ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు,పామూరు రెండవ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్. ఈ సందర్భంగా మాగుంట వెంకటేష్ ను ఉద్దేశించి వెంకీ ఎలా ఉన్నావ్... మన పాలన ఎలా ఉంది అని అడగడం జరిగింది. అందుకు వెంకటేష్ జవాబు ఇస్తూ మాగుంట వారి పాలనలో ఒంగోలు పార్లమెంట్ అద్భుతమైన రీతిలో అభివృద్ధి చెందింది అని అలాగే మా కనిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాలనలో సర్వతోముఖాభివృద్ధిగా ముందుకు సాగుతుందని జవాబు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పలువురు జిల్లా ప్రముఖులు, ఆకుపాటి మిత్రులు పాల్గొన్నారు

# బ్యాగుల దొంగ అరెస్ట్

**10 ల్యాప్‌టాప్‌లు, నగదు స్వాధీనం -1 టౌన్ సీఐ వై నాగరాజు**



**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు**
**పెన్ పవర్ జూలై 27**

ఆర్టీసీ బస్టాండ్ నందు ప్రయాణికుల బ్యాగులు దొంగతనానికి పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్టు వన్ టౌన్ సీఐ వై నాగరాజు తెలిపారు. అతని వద్ద నుండి రెండున్నర లక్ష విలువైన 10 లాప్టాప్ లు నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సందర్భంగా ఆదివారం స్థానిక ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలిపిన వివరాల మేరకు ముద్దాయి కందుకురుకు చెందిన వీసా రమేష్ బాబు అనే వ్యక్తి, ప్రయాణికుడిలా బస్సు ఎక్కినట్లు నటించి, ప్రయాణికులు సీట్లో లేకుండా బ్యాగులు మాత్రమే సీట్లు ఉన్నచోట, అతని దగ్గర ఉన్న ఖాళీ బ్యాగ్ పెట్టి, చాకచక్యంగా వారి బ్యాగ్ దొంగిలించే వాడు, ఈ విధంగా గత రెండు సంవత్సరాల నుండి ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ లో నేరాలు చేస్తూ బేగ్ లను దొంగిలించేవాడు. ఈ క్రమంలో ఒంగోలు వన్ టౌన్ సీఐ కేసు నమోదు చేసి ఆర్టీసీ బస్టాండ్ లోగల సీసీ కెమెరాల ఆధారంగా దొంగను గుర్తించి అతనిని ఆదివారం ఒంగోలు భాగ్యానగర్ వద్ద అరెస్టు చేసి వివిధ కేసులకు సంబంధించిన 10 లాప్టాప్ లు ,రూ. 1000 , డబ్బులు స్వాదినపరచు కోవటమైనది. ఈ కేసులో ప్రతిభ కనపరిచిన ఒంగోలు టౌన్ సీఐ వై.నాగరాజు, ఎస్సై ఎం.సువర్ణ, కే.సురేష్, ఏఎస్ఐ , ఎం.సాయి, హెచ్ సి, జి.విజయ్ హెచ్ సి, కానిస్టేబుళ్లు ఎం. అనిల్ లను జిల్లా ఎస్పీ గారు అభినందించారు.



## పదివేలు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ జులై 27**


గిద్దలూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణంలోని పాములపల్లె రొడ్డులో నివాసం ఉంటున్న టీడీపీ కార్యకర్త పెసరపాటి మహేష్ ఆచారి ఆనారోగ్యంతో బాధపడుతున్నారని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కి తెలియచేయగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే రూ. 10,000-00 లు ఆర్థిక సహాయం అందిచేశారు.

# యువతకు ఉపాధి కల్పన దిశగా కూటమి ప్రభుత్వం

## కూటమి పాలనలో యువతకు బంగారు భవిష్యత్తు

## కోటి 35 లక్షల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల








**గిద్దలూరు పెన్ పవర్ జులై 27**

రాష్ట్రంలోని యువతకు ఉపాధి కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని కూటమి పాలనలో చదువుకున్న యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. పరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆదివారం సాయంత్రం గిద్దలూరు మండలంలోని కంచిపల్లె , కృష్ణంశెట్టి పల్లె గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఇంటింటికి తిరిగి ఏడాది పాలనా కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు మహిళలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. కృష్ణంశెట్టి పల్లె గ్రామంలో కోటి 35 లక్షల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించారు. కృష్ణంశెట్టిపల్లె గ్రామంలో ఆనారోగ్యంతో మరణించిన గోరా నాగభూషణం కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా యాభై ఐదు వేల వంద రూపాయల చెక్కును ఆయన సతీమణి గోరా నారాయణమ్మ కు అందచేశారు. అనంతరం గ్రామ సభలో మాట్లాడుతూ గత పాలకులు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి లక్షల కోట్లు దండుకున్నారని,



అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి అన్నీ వర్గాలను నట్టేట ముంచాడని అధికారంలోకి వచ్చిన నాటి నుండి అక్రమ కేసులు, అరాచక పాలన తప్ప అభివృద్ధి ఎక్కడ జరగలేదన్నారు. మద్యం దుకాణాలను సైతం తాకట్టు పెట్టి అప్పు తెచ్చిన ఘనత జగన్ దే నన్నారు.

మద్యం ప్రభుత్వమే విక్రయిస్తుందని చెప్పి నాసిరకం మందును విక్రయించారని తద్వారా కోట్ల రూపాయలు దోచుకుని దాచుకున్నారని , ఆ స్కాములో పెద్ద తలకాయలన్ని కట కటాల పాలయ్యారని పేర్కొన్నారు . రాష్ట్రంలో వ్యవస్థలన్ని సర్వనాశనం చేశారని. ఆ కంపును కూటమి ప్రభుత్వం కడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. సంక్షోభం లో కూడా సంక్షేమం అబివృద్ధి అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వం దే నన్నారు సూపర్ సిక్స్ పథకాలతో ప్రతీ ఇంటికి సంక్షేమం అందించిందని రైతులు, మహిళలు, యువత, భవిష్యత్తుకు కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి యువతకు ఉపాధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాలుగుళ్ళ ప్రతాప్ రెడ్డి, సర్పంచులు రాజమ్మ, రామసుబ్బారెడ్డి, శేషగిరి, రాజగోపాల్, పాలుగుళ్ళ హనుమంత రెడ్డి, సూర్య నారాయణ రెడ్డి, పగడాల శ్రీనివాసులు, చెన్నబోయిన రామకృష్ణ, మరియు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గూడూరు కిషోర్ కుమార్, లక్ష్మీ దంపతులకు ఘన సన్మానం




**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 27**

ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ (వామ్)ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా రూరల్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గూడూరు కిషోర్ కుమార్,లక్ష్మి దంపతులకు ఘన సన్మానం సన్మానించారు. ఆదివారం తిరుపతి పట్టణంలోని ఇస్తా ఫంక్షన్ హాల్ లో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు జక్కా సుబ్బరాజు అధ్యక్షతన శ్రీవారికి వైశ్యుల వితరణ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా రూరల్ అధ్యక్షులు గూడూర్ కిషోర్ కుమార్ దంపతులను సత్కరించారు.నాయుడుపేట పట్టణానికి చెందిన గూడూరు కిషోర్ కుమార్ తిరుపతి జిల్లా రూరల్ అధ్యక్షులుగా బాధ్యతలను స్వీకరించిన నాటినుండి సమన్వయంతో పని చేస్తూ, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి,వైశ్యుల అభ్యున్నతకు కృషి చేస్తూ జిల్లా అధ్యక్ష పదవికి వన్నెతెచ్చారని ఆర్యవైశ్య మహాసభ (వామ్ )రాష్ట్ర అధ్యక్షులు జక్కా సుబ్బరాజు కొనియాడారు.గూడూరు కిషోర్ కుమార్ దంపతులతో పాటు పలు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న ఆర్యవైశ్య దంపతులను వామ్ ఆధ్వర్యంలో సత్కరించారు.అనంతరం కె.కృష్ణారెడ్డి శాసనాల ద్వారా పరిశోధించి రచించిన శ్రీవారికి ఆర్యవైశ్యుల వితరణ అనే పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం పుస్తకాలను పంచిపెట్టారు.1600 సంవత్సరాల క్రితమే శ్రీవారి సేవలో వైశ్యులు ఎనలేని సేవలు అందించి వారి ఉదాహరణ చాటుకున్నారని వాటిని శాసనాలలో పొందుపరిచి ఉన్నారని భావితరాలకు వైశ్యులు అందించిన సేవలు తెలిసేలా ఆ శాసనాల ఆధారితంగా పుస్తకాన్ని రచించి ప్రచురించినట్లు వాన్ రాష్ట్ర అధ్యక్షులు జక్కా సుబ్బరాజు తెలిపారు.

## సమిష్టి కృషితో గ్రామాభివృద్ధి సాధ్యం

### -ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి







**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 27**

ప్రజాప్రతినిధులు,అధికారుల సమిష్టి కృషితోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అన్నారు.ఆదివారం నాయుడుపేట ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.రానున్న వర్షాలను దృష్టిలో పెట్టుకుని మండలంలోని 19 పంచాయితీల్లో పారిశుధ్యన్ని మెరుగుపరచాలని అన్నారు.అలాగే తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. గ్రామపంచాయతీలో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట జడ్పిటిసి సభ్యులు కట్టా జ్యోతి రెడ్డి,నాయుడుపేట ఎంపీడీవో కె.సురేష్ బాబు, నాయుడుపేట తహసిల్దార్ ఎం. రాజేంద్ర,పలువురు ఎంపీటీసీ సభ్యులు,సర్పంచులు, కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం అమ్మవారి శాల అధ్యక్షులుగా ప్రసాద్



**బేస్తవారిపేట, పెన్ పవర్ జూలై 27:**

బెస్ట్ వారి పేట పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం కమిటీ అధ్యక్షులుగా వాగిచెర్ల మారుతి ప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆలయ కమిటీ శాశ్వత ధర్మకర్త మండల సభ్యులు బొంతల లక్ష్మణస్వామి ఆదివారం తెలిపారు. అలాగే యువజన సంఘం అధ్యక్షులుగా మిచ్చనగట్ల రమేష్ నువ్వ ఎన్నుకున్నామన్నారు. ఈ కమిటీ కి ఎన్నికైన సభ్యులు మూడు సంవత్సరాలు పదవి కాలం ఉంటుందని లక్షణ స్వామి తెలిపారు. రాష్ట్ర రాజధాని అమరావతి ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనానికి భూమి కేటాయించడంతో ప్రభుత్వానికి ఆర్యవైశ్య కమిటీ సభ్యులు, పట్టణంలోని ఆర్యవైశ్యులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రంగ స్వామి గుండం లోకి జాలువారుతున్న గుండ్లకమ్మ

**గిద్దలూరు పెన్ పవర్ జులై27**

రాచర్ల మం.లోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ నెమలి గుండ్ల రంగస్వామి దేవస్థానం వద్ద నీటి గుండంలోకి ఎత్తయిన కొండల నుండి గుండ్లకమ్మ నది నెమలి గుండంలోకి జలపాతంలా జాలువారుతూ జల కళ సంతరించుకుంది. గత రెండు రోజుల నుంచి నల్లమల అతివిలో కురుస్తున్న వర్షాలకు గుండ్లకమనదికి వరద వచ్చి పొంగి పొర్లుతూ నెమలిగుండం లోకి ఎతైన కొండనుండి జాలువారుతూ కనువిందు చేస్తుంది. గుండ్లకమ్మ నది గుండ్ల బ్రహేశ్వరం వద్ద పుట్టి నలమల్ల కొండకొనల్లో ప్రవహిస్తూ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయం చెంత ఎతైన కొండల మధ్య నుంచి పేద శబ్దం చేస్తూ జలపాతంగా జాలువారి భూమార్గం లో పయనించి పలు ప్రాంతాల్లో భూముల సస్యశ్యామలం చేస్తూ చివరకు సముద్రంలో కలుస్తుంది. నెమలిగుండ్ల రంగనాయక స్వామి చెంత జలపాతం లా గుండంలోకి దుముకుతుండటం ను తిలకించేందుకు పర్యాటకులు భారీగా తరలి వస్తున్నారు . ఈ జలపాతం వద్ద పోలీస్ తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు .



# పొన్నాలూరులో ఉచిత వైద్య శిబిరం




**పొన్నలూరు పెన్ పవర్ జులై 27**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఒంగోలు వెంకటరమణ నర్సింగ్ హోమ్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా వైద్యులకు మండల టిడిపి నాయకులకు ఘన స్వాగతం పలికి వారికి పుష్ప గుచ్చం శాలువాలు కప్పి సన్మానించారు. ఈ మెగా వైద్య శిబిరంలో మొత్తం 376 మందికి వివిధ వ్యాధులు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించగా కంటికి సంబంధించి 110 మందికి, మెదడు వెన్నపూస కి సంబంధించి 150 మందికి, ఊపిరితిత్తుల వ్యాధికి సంబంధించి 56 మందికి, గుండెకి సంబంధించి 70 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో కంటికి సంబంధించి 32 మందికి కంటి చికిత్స కోసం హాస్పిటల్ కు రెఫర్ చేశారు, ఈ కార్యక్రమంలో డాక్టర్లు చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యేశ్వరి, వరుణ్ మిత్ర, జావేద్ అహ్మద్, సుధాకర్ మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు మండల నాయకులు మండవ ప్రసాద్, గుమ్మల్ల వెంకట్రావు, మండవ మురళి మోహన్, పల్లపోతు రమేష్ బాబు, మన్నెం రమణయ్య, దాసరి కృష్ణ, రాఘవరెడ్డి, రమణారెడ్డి, ఉన్నం శ్రీనివాసులు, చల్లా శ్రీనివాసులు, మధు బాబు నరేంద్ర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాయుడుపేట మున్సిపల్ సెక్రటరీ గోవా మాధవయ్యకు ఘన సన్మానం

**నాయుడు పేట, పెన్ పవర్, జూలై 27**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట మున్సిపాలిటీ కమిటీ సెక్రటరీగా ఇటీవల నియమితులైన జువ్వలపాలెం గ్రామానికి చెందిన గోవా మాధవయ్యకు మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఆదివారం జువ్వలపాలెం గ్రామంలోని గోవా మాధవయ్య నివాసంలో మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు వైసిపి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గోవా మాధవయ్యకు మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ కౌన్సిలర్ దువ్వూరు లక్ష్మీనారాయణ రెడ్డి, వైసిపి నాయకులు మారం రెడ్డి ముత్యాల రెడ్డి,పేర్నాటి రాహుల్,గోవా వంశీకృష్ణ,గోవా భరత్ కుమార్,గోవా మునికృష్ణయ్య, బిరదవాడ మల్లికార్జున్,మల్లాం సుబ్రమణ్యం, అక్కుపల్లి హరిబాబు,గోవా శ్రీనివాసులు తదితరులు శాలువాలు కప్పి,పూలమాలలు వేసి,సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయన మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.



# వైద్య ఆరోగ్య ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి...

## మెడికల్ హెల్త్ యూనియన్ నాయకులు డిమాండ్....

**కార్పొరేషన్ ఒంగోలు పెన్ పవర్ జూలై 27**

యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిూస్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం ఆదివారం ఒంగోలు సి.ఐ.టి.యు జిల్లా కార్యాలయం నందు యూనియన్ జిల్లా అధ్యక్షులు వై. సురేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తొలగించిన మగ ఆరోగ్య కార్యకర్తలు ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. రీడిప్లోయ్మెంట్ విధానం వలన మహిళా ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని కావునా రీడిప్లోయ్మెంట్ విధానాన్ని రద్దుచేసి ఎక్కడ వేతనాలు పొందుచున్నారో అక్కడే విధులు నిర్వహించేలా చెర్యలు తీసుకోవాలని కోరారు.ఆన్ లైన్ వర్క్ యాప్స్ సంఖ్య తగ్గించి పనిభారం తగ్గించాలని, పి.ఆర్. సి నియమించి ఐ.ఆర్ ఇవ్వాలని, సి. పి. స్ విధానం రద్దు చేసి %ంఆఐ% అమలు చేయాలని కోరారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. శ్రీధరబాబు మాట్లాడుతూ ప్రతి పి. హెచ్. సి లో డేటా ఎంట్రీ ఆపరేటర్ ని నియమించాలని, గ్రామ, వార్డ్ హెల్త్ సెక్రటరీలను వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోకి తీసుకు రావాలని అలాగే వైద్య ఆరోగ్య శాఖ విధులు మాత్రమే చేయించాలని కోరారు.ఈ సమావేశంలో యూనియన్ నాయకులు బెజవాడ. వెంకటేష్, ఎం .నాయక్, పి. కుమారి తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి


**లబ్ధిదారులకు రూ. 1,08,422 చెక్కుల పంపిణీ**




**కందుకూరు పెన్ పవర్, జూలై 27:**
కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి సహాయ నిధి 1,08,422 రూపాయల గల 3 చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని ఆర్థిక స్తోమత లేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టాల్లో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వంలో పేదల ఆరోగ్యం విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, యువ నాయకులు నారా లోకేష్ ఎంత పెద్ద మొత్తంలో నైనా ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సోంపల్లి మనోహర్, మోతుకూరి పర్వతాలు, బోయపాటి వెంకటేశ్వర్లు, బోయళ్ళ కొండనాయుడు, ముళ్లపాటి మహేష్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అదాని స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి

**వామపక్ష పార్టీలు పిలుపు**



**కందుకూరు పెన్ పవర్, జూలై 27**
పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయం నందు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్ల పై పోరుబాట కరపత్రం విడుదల చేశారు. అదాని స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. స్మార్ట్మీటర్లు బిగించడం అంటే ప్రజల మీద అధిక కరెంటు చార్జీలు వసూలు చేస్తారు. గంట గంటకు కరెంటు చార్జీలు పెరుగుతాయని ప్రజల సొమ్మును కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని తెలిపారు. ఇంటికి కరెంటు మీటర్లు పెట్టటానికి పూస్తే వద్దని వ్యతిరేకించాలని చెప్పాలని బిగించిన తర్వాత ఇబ్బంది పడే కన్నా ముందుగానే వద్దని చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గా కార్యదర్శి బి సురేష్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కే మోహన్ రావు, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు కె నాంచార్లు, సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్ఏ గౌస్, డి ఎం రాయుడు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్‌తో పేదల జీవితాల్లో వెలుగులు

**కందుకూరు పెన్ పవర్, జూలై 27**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని టిడిపి నాయకులు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం పెద ఓగూరు గ్రామంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు గ్రామ పార్టీ అధ్యక్షులు బి వెంకటేశ్వర్లు సూచనలతో కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పచ్చవ తిరుపతి స్వామి, బుర్ర కొండయ్య, బుర్ర సింగయ్య, బుర్ర రమణయ్య, దాసరి శ్రీను, పోటికలపూడి మోహనరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు

## అభివృద్ధి సంక్షేమానికి చిరునామా కూటమి ప్రభుత్వం -ఇంటూరి నాగేశ్వరరావు











**కందుకూరు పెన్ పవర్, జూలై 27**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయం ప్రకారం పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని చేరవేయడమే లక్ష్యంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం కొనసాగుతుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. కందుకూరు పట్టణంలోని 31వ వార్డు కోవూరు రోడ్ లో సాయి నగర్ 1వ లైన్ తదితర ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమానికి చిరునామా కూటమి ప్రభుత్వమని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నిర్వహించారు. ఏడాది పాలనలో వృద్ధులకు పెన్షన్ 4 వేలు కు పెంచటం, వికలాంగుల 6 వేల రూపాయలు, శాశ్వత వికలాంగులు 15 వేల రూపాయలు అందించడం, తల్లికి వందనం, దీపం పథకం ద్వారా మూడు సిలిండర్లు, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ వంటి కీలక హామీలను ప్రభుత్వం ప్రతిష్టాత్మక అమలు చేసిందని వివరించారు. త్వరలో రైతులకు పెట్టుబడి సహాయం అందించి అండగా నిలిచేందుకు అన్నదాత సుఖీభవ పథకం అమలకు సిద్ధంగా ఉందని తెలిపారు. మహిళల ప్రయాణ భద్రత సౌలభ్యం కోసం ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం అమల్లోకి తీసుకు వస్తున్నాడు తెలిపారు. వార్డుల్లో ప్రజలతో నేరుగా మాట్లాడటం వారి సమస్యలు తెలుసుకోవడం ద్వారా ఆయా వార్డుల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికల రూపొందించడానికి ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజల సూచనలు ఆలోచనలు ప్రభుత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో తీసుకువచ్చిన సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి జీవితాన్ని మెరుగుపరుస్తాయి ధీమా వ్యక్తం చేశారు. ముందుగా ఈ కార్యక్రమానికి చేసిన ఎమ్మెల్యేకి వార్డు నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు అత్తంటి శివ కృష్ణ, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, వార్డు నాయకులు పీలా శ్రీనివాసరావు, జమ్మూ వెంకటకృష్ణ చైతన్య, చుంచు వేణు, పసుపులేటి రమణయ్య, సవిడిబోయిన సాయి, పాలడుగు ఆంజనేయులు, సురేష్ గుమ్మల్ల మాల్యాద్రి పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ముచ్చు శ్రీను, చిలకపాటి మధుబాబు షేక్ రఫీ బెజవాడ ప్రసాద్, అప్పనబోయిన నరసింహం, పువ్వాడి మౌనిక, రావూరి రామకోటయ్య, ముచ్చు వేణు, సవిడిబోయిన వెంకటకృష్ణ, అల్లం వెంకటేశ్వర్లు. అత్తంటి శ్రీహరి నాయుడు, పోకూరి రాంబాబు, చుండూరు శ్రీను, మేడా మల్లికార్జున, ముప్పవరపు వేణు, భవనాసి వెంకటేశ్వర్లు, నల్లూరి సూర్యనారాయణ, పొడపాటి. నాగేశ్వరరావు, తానికొండ శీను, చక్క కేశవ, కోట కిషోర్, గుమ్మ శివ, మచ్చ మనోహర్, చల్లా మహేంద్ర, ఓరుగంటి రామ్మూర్తి, గొల్లప్రోలు కొండలు, చంద్రశేఖర్, అత్తంటి శ్రీ లక్ష్మమ్మ, అన్ని వార్డు అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలామ్ జీవితం అందరికీ ఆదర్శం

**- జనసేన రాష్ట్ర నేత దేవకి వెంకటేశ్వర్లు**





**కనిగిరి పెన్ పవర్, జూలై 27**
విద్యార్థి, యువజనుల్లో విజయకాంక్షను రగిలించడమే కాక యావత్ సమాజంలో స్ఫూర్తి నింపిన భారతరత్న, దివంగత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శమని జాతీయ వాసవి సత్ర సముదాయ చైర్మన్, జనసేన రాష్ట్ర నేత దేవకి వెంకటేశ్వర్లు కీర్తించారు. మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా ప్రఖ్యాతిగాంచిన గొప్ప మానవతా మూర్తి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా దేవకి కార్యాలయం లో కలాం చిత్రపటానికి దేవకి వెంకటేశ్వర్లు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేవకి మాట్లాడుతూ, కలలంటే నీకు నిద్రలో వచ్చేవి కావు, నిన్ను నిద్రపోనివ్వకుండా చేసేవి. అందుకే కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అని సమాజానికి గొప్ప సందేశం అందించిన మహనీయుడు కలాం అని కొనియాడారు. పెద్ద పెద్ద లక్ష్యాలను పెట్టుకుని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలన్న అబ్దుల్ కలాం పిలుపే ఒక ప్రభంజనం అని స్పష్టం చేశారు. శాస్త్రవేత్తగా, విద్యావేత్తగా, అధ్యాపకుడిగా, రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం అందించిన సేవలను ఈ సందర్భంలో ప్రతి ఒక్కరూ మననం చేసుకుని ఆయన చూపిన ఆదర్శాల బాటలో ముందుకు సాగాలని దేవకి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి దొరస్వామి నాయుడు, జనసేన పార్టీ నాయకులు బాషా, అంజి నాయుడు, కాజా, అక్బర్, ముత్యాల నరేష్ నాయుడు, బ్రహ్మారెడ్డి, నున్న శ్రీను, సుబ్బయ్య, ఆర్యవైశ్య సంఘం నాయకులు దేవకి శ్రీనివాస్, మల్లికార్జునరావు, కె వెంకటస్వామి, పైడిమర్రి సుబ్బయ్య, కోట కొండలు, తదితరులు పాల్గొన్నారు.

# 13 మంది మలినేని సుశీలమ్మ కళాశాల విద్యార్థినులకు ప్రాంగణ ఎంపికల్లో సావంటిస్ కంపెనీలో ఉద్యోగాలు



**కందుకూరు పెన్ పవర్, జూలై 23:**
కనుమళ్ల గ్రామం లోని మలినేని సుశీలమ్మ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలోని నాల్గవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులలో 72 మందికి గాను 13 మందికి ప్రముఖ బహుళ జాతి సంస్థ సావంటిస్ లో (సంవత్సరానికి 2.5 నుండి 3.5 లక్షలు) ఉద్యోగ అవకాశాలు సాధించారని కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్ళు తెలిపారు. ఈ సంధర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థినులను కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్ళు అభినందిస్తూ, ఉద్యోగాలు సాధించిన వెంటనే అలసత్వం రానివ్వకుండా ఇంకా పట్టుదలతో ముందుకు వెళ్లాలని తెలియజేసారు. ఈ ప్రాంగణ ఎంపికల ప్రక్రియ 19 జులై న మొదలై, 4 దశలలో జరిగిన వివిధ పోటీ విభాగాల్లో ఉత్తమ ప్రతిభసాధించిన విద్యార్థినులకు ఈ అవకాశం లభించిందని, ప్రస్తుతం ఉన్న ఆర్థిక మాంధ్యం పరిస్థితుల్లో కూడా ప్రకాశం జిల్లాల్లో ఈ కంపెనీ తరుపున అవకాశం కలిగిన కళాశాలల్లో మలినేని సుశీలమ్మ కళాశాల కుడా ఉండటం చాలా ఆనందించతగ్గ విషయం అని ఈ కళాశాల ఉపాధి కల్పనా అధికారిణి ఆర్. శ్రవంతి తెలియజేసారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థినులను కళాశాల డైరెక్టర్ డాక్టర్ అన్నమనేని గోపాల కృష్ణ మూర్తి , వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.



# రాజేష్ చిన్న పిల్లల హాస్పిటల్‌ను ప్రారంభించిన మంత్రి, ఎమ్మెల్యే







**కందుకూరు పెన్ పవర్, జూలై 27**
పట్టణంలోని పామూరు బస్టాండ్ సమీపంలో కొత్తగా ఏర్పాటు చేసిన రాజేష్ చిన్నపిల్లల హాస్పిటల్ ను ఆదివారం ఉదయం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ముందుగా ఆసుపత్రి ప్రారంభానికి విచ్చేసిన మంత్రి ఎమ్మెల్యే కి నిర్వాహకులు రాజేష్ స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్నపిల్లలకు మంచి వైద్య సేవలు అందించాలని, ప్రజల అభిమానం పొందాలని నిర్వహకులకు సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి తో కలిసి ఈ ప్రారంభోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, మీ సేవలు ప్రజలకు ఉపయోగపడాలని ఆశిస్తున్నా అని నిర్వాహకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు కోరుకొండ అంజిబాబు, మట్టిగుంట శ్రీనివాసరావు, షేక్ రఫీ, గోచిపాతల మోషే, నాదెళ్ల వెంకటరమణయ్య, అల్లం వెంకటేశ్వర్లు, ముచ్చు శ్రీను, ద్రాక్షాయిని ఇతర నాయకులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## వాయు లింగేశ్వరున్ని సేవలో మద్రాస్ హైకోర్టు జడ్జ్



**శ్రీకాళహస్తి పెన్ పవర్, జులై 27 :**
శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి ఆదివారం మద్రాస్ హైకోర్టు జడ్జి ప్రధాన న్యాయమూర్తి మణింద్ర మోహన్ శ్రీవాస్తవ కుటుంబ సభ్యులతో వచ్చారు. దేవస్థానం ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి వారికి స్వాగతం పలికి స్వామి వారి దర్శన ఏర్పాట్లు కల్పించారు. అనంతరం శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధి వద్ద వేద పండితులచే ఆశీర్వచనం ఇప్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# పండ్లలో రా..రాజు మామిడి పండు

## మామిడి తోటల సాగు రైతులకు పలు సూచనలు చేసిన.

## ఉద్యానశాఖ, అధికారిణి. ఎం. సుధామయి







**కావలి పెన్ పవర్ (ఆర్సీ ఇంచార్జ్) జులై 27**
పండ్ల కు రారాజు మామిడి పండు, మామిడిపండు అనగానే నోట్లో నీళ్లు ఊరడం సహజం. అందరూ ఎంతో ఇష్టపడే మామిడి పండ్ల తోటలు సాగు చేసే రైతులు జులై, ఆగస్టు, మాసంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఉద్యానశాఖ, అధికారిణి. ఎం. సుధామయి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కావలి డివిజన్ పరిధిలో సుమారు 3 వేల ఎకరాల విస్తీర్ణంలో మామిడి తోటల సాగు చేస్తున్నారు అని వేసవి పంట దిగుబడి అనంతరం ఎండిపోయిన చెట్ల కొమ్మలు కత్తిరింపులు చేపట్టాలి అన్నారు. ఎందుకు అంటే జులై, ఆగస్టు, మాసం అనుకూలంగా ఉంటుంది కాబట్టి మామిడిలో బాగా ఎండిపోయిన కొమ్మలను, అడ్డదిడ్డంగా పెరిగిన కొమ్మలను, పైన గొడుగు కొమ్మలను, తీసి వేసుకొని సూర్యరశ్మి చెట్టుకి బాగా తగిలేలాగా కొమ్మ కత్తిరింపులు చెపట్టాలి అని తెలిపారు. తోటల్లో వదిలేసిన కాయలను కింద పడి మగ్గిపోయిన కాయలను తీసివేసి బయటపడేసి పూడ్చి పెట్టాలని ఇలా చెయ్యనిచో పండు ఈగ సమస్య తరువాత సీజన్లో మనకి ఎక్కువగా కనిపిస్తుంది అన్నారు. ఈ కొమ్మ కత్తిరింపులు చేపట్టడం వల్ల గాలి, వెలుతురు బాగా సోకి చీడపీడల సమస్య బాగా తగ్గుతుంది అన్నారు. ఎవరైతే ఈ కొమ్మ కత్తిరింపులు చేపట్టకుండా ఉంటారో అలాంటి తోటల్లో ఎన్ని పురుగు మందులు పిచికారీ చేసిన తెగుళ్ల బెడద తగ్గదు అన్నారు. కావున రైతులు సకాలంలో కొమ్మకత్తిరింపులు చేపట్టాలని తెలిపారు.

**మామిడి సాగులో కీలకమైన యాజమాన్య పద్ధతులు**
మామిడి సాగులో కీలకమైన యాజమాన్య పద్ధతులు మెరుగైన ఫలితాలు మామిడి సాగుకు అన్ని నేలలు అనుకూలం చౌడు, నీరు నిలువ ఉండే బరువైన నల్ల రేగడి నేలల్లో మాత్రం నాట కూడదు లోతైన నేలల్లో వేర్లు బాగా వ్యాపించి చెట్లు అభివృద్ధి చెంది చాలా కాలం ఫలాలను ఇస్తాయి. ఉదజని సూచిక 7.5 నుండి 8 ఉన్న నేలలు మరింత అనుకూలం. మామిడి తోటల్లో చెట్లు బాగా పెరిగి మంచి దిగుబడులు పొందాలంటే సరైన పోషకాలు సమపాళ్లలో అందించడం ఎంతో అవసరం అన్నారు. భూసార పరీక్షలు ఆధారంగా పోషకాల లభ్యత పరిగణలోకి తీసుకొని సిఫార్సు చేసిన ఎరువులను మాత్రమే వాడుకోవాలి అని మామిడిలో ఎరువుల యాజమాన్యం తక్కువ వర్షపాతం గల ప్రదేశాల్లో ఎరువులు పోషక పదార్థాలను వర్షాకాలం ఆరంభంలోనూ ఎక్కువ వర్షపాతం ఉన్న ప్రదేశాల్లో వర్షాకాలం చివరలో వేసుకోవడం ద్వారా ఎరువుల వృధాను అరికట్టవచ్చు అన్నారు. వేసవిలో పంట దిగుబడి పూర్తయిన తర్వాత మామిడి చెట్లలో కొమ్మ కత్తిరింపులు కీలకంగా ఉంటుంది దీని ఆధారంగానే తదుపరి పంట దిగుబడి పెరుగుదల ఉంటుంది. పది సంవత్సరాలు పైబడిన ఒక్కొక్క చెట్టుకి 10 కేజీల పశువులు ఎరువు, రెండు కేజీల యూరియా, మరియు ఒక కేజీ పొటాష్ వేసుకోవాలి. యూరియాను రెండు సమభాగాల్లో వేసుకోవచ్చు అన్నారు.

**పోషకాల లోపాలకు**
మామిడిలో పోషక లోపాలు అధికంగా ఉన్న చెట్టుకి 50 నుండి 75 గ్రాములు బోరాక్స్,125 నుండి 150 గ్రాములు జింక్ సల్ఫేట్, 125 నుండి 150 గ్రాములు మెగ్నీషియం సల్ఫేట్ జూలై ,ఆగస్టు, నెలలో పాదుల్లో వేసుకోవాలి అని జింకు, బోరాన్ లోపం తక్షణ నివారణకు ఒక గ్రామ చిలేటెడ్ జింక్, 1.25 గ్రామ్ బోరాను లీటర్ నీటికి కలిపి కొత్త చిగుళ్ళు వచ్చేటప్పుడు మొక్క పెరుగుదల ఉన్నప్పుడు చెట్లు బాగా తడిచేటట్లు పిచికారి చేయాలన్నారు. ఇనుప ధాతువు లోప నివారణ కి 2.5 గ్రాములు అన్నభేది ఒక గ్రాము నిమ్మ ఉప్పు లేదా ఒక బద్ద నిమ్మరసం ఒక లీటర్ నీటిని కలిపి 15 రోజులలో రెండుసార్లు పిచికారి చేయాలి. రైతు పాటించాల్సిన జాగ్రత్తలు రైతులు సిఫార్సు చేసిన పోషకాలను 50% పశువుల రూపంలో మిగిలిన 50% మీ రసాయన ఎరువులు అందించాలిఅన్నారు. జీవన ఎరువులను సేంద్రియ ఎరువులతో కలిపి చెట్ల పాదుల్లో వేసుకోవాలి అని,ఆ సమయంలో భూమిలో తగినంత తేమ ఉండేటట్లు జాగ్రత్త తీసుకోవాలి అన్నారు, 10 సంవత్సరాల పైబడిన చెట్టుకి సిఫార్సు చేసిన సూక్ష్మ పోషకాల ద్రావణాన్ని కనీసం 8 లీటర్లు పిచికారి చేసుకోవాలి అని ఉద్యానశాఖ తరపున రైతులకు సూచించారు.

## శిలాఫలకాలు పగలకొట్టే సంస్కృతి బొజ్జల కుటుంబానికి ఎప్పుడులేదు. తిరుపతి పార్లమెంట్ తెదేపా ఎస్టీ సెల్ అధ్యక్షులు ఏం సుబ్బయ్య



**శ్రీకాళహస్తి - పెన్ పవర్, జూలై 27**
శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మూడు రోజులకు ముందు మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మా శిలాఫలకాలు పగల కొట్టేశారు, ఎత్తుకెళ్లారు, దాచిపెట్టారు ఎక్కడా లేకుండా చేశారు అని తెగ ఊగిపోయి చెప్పడం జరిగింది. ఆదివారం తిరుపతి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు సుబ్బయ్య పాత్రికేయులతో మాట్లాడుతూ అయ్యా గత వైసిపి ప్రభుత్వం లో వందల శిలాఫలకాలు బొజ్జల.గోపాల కృష్ణారెడ్డి అభివృద్ధి శిలాఫలకాలు మీరు కొట్టివేయడం జరిగినది దానికి తగిన రుజువు మా దగ్గర ఉన్నాయి. గతంలో విజ్ఞానగిరి కొండపైన సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో మరమ్మత్తులు జరుగుతున్నందువలన శిలాఫలకాలను తీసి పక్కన పెట్టడం జరిగినది తప్ప వేరే ఏ ఉద్దేశం లేదు. రెండోది ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో మీ శిలాఫలకం పైన ఉన్న కుక్కిలు ఊడిపోవడం వల్ల దానికి కొత్త కొక్కిలు వేసి అక్కడ పెట్టండి అని శాసనసభ్యులు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హాస్పిటల్స్ స్టాఫ్ కు చెప్పడం జరిగింది అంతేతప్ప అది పెరికేయాలను తీసేయాలని ఉద్దేశం అయితే కాదు మీరు దాన్ని పెద్ద రగడ చేశారు మీ శిలాఫలకాలను మా కార్యకర్తలు పగలగొట్టే పని అయితే ఇవాల్టికి ఒక్క శిలాఫలకం కూడా శ్రీకాళహస్తిలో ఉండేది కాదు అది మా సంస్కృతి కాదు మాకు కీర్తిశేషులు మాజీ మంత్రివర్యులు.మా బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కానీ ఆయన తనయుడు ప్రస్తుత శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాకు క్రమశిక్షణ మంచి పద్ధతి నేర్పించారు తప్ప శిలాఫలకాలను కొట్టే సంస్కృతి మాకునేర్పియలేదు . ఒకవేళ మేము ఎక్కడైనా పొరపాటు చేస్తారేమో అని కూడా తెలుగుదేశం పార్టీ నుండి సస్పెండ్ చేస్తామని ఆయన మాకు గట్టిగా వార్నింగ్ ఇవ్వడం కూడా జరిగినది అలాంటి సందర్భంలో బొజ్జల కుటుంబం పైన నిందలు వేయడం మంచిది కాదు మాజీ శాసనసభ్యులు. మధుసూదన రెడ్డి నోరు అదుపులో పెట్టుకుంటే మంచిది.

## అన్నప్రసాద కేంద్రంలో భక్తులతో కలిసి అన్న ప్రసాదం స్వీకరించిన భారత మాజీ ఉప రాష్ట్రపతి.



**తిరుపతి/పెన్ పవర్/జూలై 27**
భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్ నాయుడు తో కలిసి ఆదివారం తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులతో ముచ్చటించారు. అన్నప్రసాదాలు రుచికరంగా, శుభ్రంగా ఉన్నాయని భక్తులు ఆయన వద్ద ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు శ్రీవారి సేవకులు అందిస్తున్న సేవలను కూడా ప్రశంసించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, టీటీడీ అందిస్తున్న అన్నప్రసాదం ఎంతో శుచిగా, రుచిగా ఉందని తెలిపారు. శ్రీవారి సేవకులుగా భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ సహక్తులకు సేవలందించడం ఆనందదాయకమైన విషయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ భానుప్రకాశ్ రెడ్డి, అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు మోసాలను ప్రజాక్షేత్రంలో ఎండ గడుదాం

### మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ



**పలమనేరు,పెన్ పవర్, జులై 27**
చంద్రబాబు మోసాలను ప్రజాక్షేత్రంలో ఎండ గడుదామని మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు.ఆదివారం పలమనేరు నియోజకవర్గ వైయస్ ఆర్ సీపీ కార్యాలయంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించి పార్టీ గ్రామ కమిటీలు త్వరతగతిన ఏర్పాటు చేయాలని సూచించారు. చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరించాలని, కూటమి ప్రభుత్వంలో విద్యార్థులు మొదలుకుని రైతన్నల వరకు అందరూ మోసపోయారని,ప్రజల్లో ఉంటూ ప్రజల పక్షాన నిలుద్దామని,అక్రమ కేసులకు ఎవ్వరూ భయపడవద్దని,ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామన్నారు.చట్టపరంగా పోరాడదామని రానున్న స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు.ప్రజాస్వామ్యంలో గెలుపు, ఓటములు సహజం. ఎవరూ నిరుత్సాహపడొద్దని, సోషల్ మీడియాలో సృజనాత్మక పోస్టులు చేయాలన్నారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతుల్ని చేయాలని,పని చేయడం మీ వంతని, మీకు అండగా ఉండడం పార్టీ వంతని అన్నారు. ప్రతి ఒక్కరికీ భవిష్యత్‌లో న్యాయం చేస్తామని తెలిపారు. వైఎస్ జగన్ బయటకు వస్తుంటే జనం బ్రహ్మరథం పడుతున్నారు.దీన్ని చూసి అధికార పార్టీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, గతంలో మనం చేసిన మంచిని మరోసారి ప్రజలకు గుర్తు చేయాలన్నారు. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం ద్వారా నాయకులు భాగస్వాములై ప్రజలను చైతన్యవంతుల్ని చేయాలని,బాబు ష్యూరిటీ- మోసం గ్యారంటీ క్యూ ఆర్ కోడ్ కు సంబంధించి విస్తృతంగా ప్రచారం చేసి,ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు.ఇందులో నాయకులు హేమంత్ కుమార్ రెడ్డి,జాఫర్, ప్రహ్లాద, మురళి,రమేష్ రెడ్డి,రెడ్డి ప్రసాద్,బాగారెడ్డి,జీడీ బాబు,నాగరాజు,రెడ్డప్ప,శ్యాంసుందర్ రాజు,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా రక్తదానం




**కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) జులై 27**
అభ్యుదయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివంగత మాజీ రాష్ట్రపతి, అణు శాస్త్రవేత్త ఏపిజె అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా రెడ్ క్రాస్ భవనంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ ట్రస్ట్ వ్యవస్థాపకులు పఠాన్ ఖాదర్ బాషా మాట్లాడుతూ, అబ్దుల్ కలాం రాష్ట్రపతి ఐనా నిరాడంబరంగా జీవించారని, పదవీ విరమణ తరువాత విద్యార్థులలో వ్యక్తిత్వ వికాసం కోసం పలు విద్యాసంస్థలలో ప్రసంగించి, విద్యార్థులను చైతన్య పరిచారని పేర్కొన్నారు. భారతదేశాన్ని అణుశక్తితో రక్షణపరంగా తిరుగులేని శక్తిగా మాలిచారని వివరించారు. అనంతరం పలువురు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, జూనియర్ రెడ్ క్రాస్ కన్వీనర్ గాదిరెడ్డి హరనాథ్,ముఖ్య అతిథి ప్రసన్న మరియు అభ్యుదయ చారిటబుల్ ట్రస్ట్ కమిటీ సభ్యులు పి శ్రీకాంత్, బి శ్రీను, కిరణ్,అశోక్,సుభాని,రాజు, వెంకటేశ్వర్లు,వసంత్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సహాయం అందజేత



**కావలి పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) జులై 27**
కావలి రూరల్ మండల పరిధిలోని చెన్నాయపాలెంలో గత మూడు సంవత్సరాలుగా గర్భసంచి క్యాన్సర్‌తో మంచానికే పరిమితమైన శ్రీ వాణి కి ఆదివారం సంయుక్త సేవా సంస్థ సభ్యులు నేలపాటి వెంకటరమేష్, ఎం వి ఎన్ ప్రసాద రావు, లంకపల్లి శ్రీనివాస రావు, రామమూర్తి - మహేశ్వరి, వాకాటి మహేంద్ర, శ్రీ దేవి, వేమూరు సురేష్ బాబు మరియు సంయుక్త నృత్య కళా నిలయం నాట్య గురువు గంగపట్నం లిఖిత మరియు ఆమె శిష్య బృందం సహకారంతో 13 వేల రూపాయలు నగదును, అళహరి రామకృష్ణ సహకారంతో సంయుక్త సేవా సంస్థ నెలవారీ చందా దారుల సహకారంతో 5 వేల రూపాయలు విలువ చేసే నిత్యావసర వస్తువులు, బియ్యం అందజేసి చేయూతనిచ్చి ఆదుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ సీనియర్ సభ్యులు మాట్లాడుతూ శ్రీ వాణి గత మూడు సంవత్సరాలుగా గర్భసంచి క్యాన్సర్‌తో బాధపడుతున్నారని తెలిపారు. ఇప్పటి వరకూ కొన్ని ఆపరేషన్లు జరిగినా వ్యాధి నయం కాకపోవడం చాలా బాధాకరంగా ఉందన్నారు. నేడు తమ యొక్క సంస్థ సభ్యులం కలిసి చెన్నాయపాలెం వచ్చి ఆ కుటుంబం సభ్యులకు ధైర్యం చెప్పి పరామర్శించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం శ్రీవాణి ఆరోగ్య పరిస్తితి పూర్తిగా క్షీణించడంతో మంచానికే పరిమితం కావడం జరిగిందని తెలిపారు. సంయుక్త సేవా సంస్థ దృష్టికి శ్రీవాణి గురించి తెలియడంతో నేడు ఆర్థిక సహాయం నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.

# పోలీస్ గెస్ట్ హౌస్ కాన్ఫెరెన్స్ హాల్ నందు ప్రొబేషనరీ సబ్ ఇన్స్పెక్టర్‌కు సమావేశం ఏర్పాటు

**తిరుపతి/పెన్ పవర్/జూలై 27**

పోలీస్ ఉద్యోగం అనేది విలువలతో కూడిన క్రమశిక్షణ చాలా ముఖ్యమని అలా చేసినప్పుడే విధి నిర్వహణలో ఎక్కడ ఉన్న రాణించగలమని తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ వి హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ అన్నారు పోలీస్ గెస్ట్ హౌస్ కాన్ఫెరెన్స్ హాల్ నందు ప్రొబేషనరీ సబ్ ఇన్స్పెక్టర్ కు సమావేశం ఏర్పాటు చేశారు. తిరుపతి జిల్లాకు 36 మందిని ప్రొబేషనరీ సబ్ ఇన్స్పెక్టర్ లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. వారిలో కర్నూలు రేంజ్ కు చెందిన 32 మంది కాగా, గుంటూరు రేంజ్ కు చెందిన నలుగురు ఉన్నారు. వీరితో 21 మందిలు కాగా, 15 మందిలు ఉన్నారు. 36 మందిలు, లకు జిల్లా లోని వివిధ పోలీసు స్టేషన్స్ కేటాయించటం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ వి . హర్షవర్ధన్ రాజు ఐపిఎస్., మాట్లాడుతూ... నూతనంగా బాధ్యతలు చేపడుతున్న ఎస్సైలు పోలీస్ శాఖ పై గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని ఎస్పీ అన్నారు. మనం ట్రైనింగ్ లో పొందినశిక్షణ, విధినిర్వహణలో వచ్చే సవాళ్లు వేరుగా ఉంటాయని ఆ సవాళ్లను అధిగమించి ముందుకు వెళ్ళి ప్రజలకు సరైన న్యాయం చేసినప్పుడే మంచి గుర్తింపు వస్తుందన్నారు. మనకు తెలిసినవన్నీ నిజాలు కాదని, మనకు తెలియనివన్నీ అబద్ధాలు కాదన్న విషయం మొదట గ్రహించి నిజ, నిజాలు వెలుగు తీసే విధంగా ఇన్వెస్టిగేషన్ చేసి కంప్లైంట్ కి న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్ ఐ లుగా బాధ్యతలు చేపట్టిన వారందరూ ఉన్నతమైన చదువులు చదువుకున్న వచ్చిన వారే.. కాబట్టి మీరు వెళ్లిన పోలీస్ స్టేషన్లో మీ ప్రతిభ కనబరచాలన్నారు. మీరు ఏ ర్యాంకులో ఉన్న మీయొక్క నడవడికనిబట్టే మీకు మన పోలీసు సిబ్బందిలో ప్రజల్లో మర్యాద పెరుగుతుందన్నారు. పోలీస్ శాఖలో హోంగార్డు నుండి ఉన్నత స్థాయి అధికారి వరకు అందరూ ఒకటేనని ప్రతి ఒక్కరిని మీరు గౌరవించాలన్నారు. సమయపాలన పాటించడం చాలా అవసరమని... అలా పాటించినప్పుడే మీపై గౌరవం పెరుగుతుందన్నారు. మీరు క్రమశిక్షణ తప్పితే... మీ క్రింద స్థాయి సిబ్బంది కూడా క్రమశిక్షణ తప్పుతారు అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో మంచి, చెడులు ఉంటాయని మనం మంచిని గ్రహించి ప్రతి ఒక్కరిని మంచి మార్గంలో నడిపించే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఏదైనా ఘటన జరిగినప్పుడు మీ ఉన్నతాధికారులకు మొదట సమాచారం ఇచ్చి ఎట్టి పరిస్థితులలో ఘటనా స్థలానికి వెళ్లి పూర్తి స్థాయిలో పరిశీలించాలని అలా



పరిశీలించాలన్నారు. అలా పరిశీలించినప్పుడే అక్కడ ఏం జరిగిందో అనేది మీకు తెలుస్తుందన్నారు. అలా కాకుండా ఎవరో చెప్పిన మాటలు విని... మీరు నిర్ణయం తీసుకుంటే దానివల్ల చాలా పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని... మీ నిర్ణయం మీరే తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్లలో రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించాలన్నారు. అంతే కాకుండా ఏదైనా ఘటన జరిగినప్పుడు ఆ రికార్డును మీరే వ్రాసుకునే అలవాటు చేసుకుంటే మంచిదన్నారు. ప్రతి ఒక్కరికి కమ్యూనికేషన్ చాలా ముఖ్యమన్నారు ప్రజలతో సంబంధాలు కలిగి ఉంటే ఎంతటి కేసునైనా ఇట్టే ఛేదించవచ్చున్నారు. ప్రజలతో సంబంధాలు కలిగిఉంటే ఒక్కొక్క సారి ఎంత పెద్ద వివాదం జరిగిన... చిన్న మాటతో పరిష్కరించవచ్చున్నారు. ఏదైనా ఘటన జరిగినప్పుడు అక్కడ జరిగింది... జరిగినట్టుగా చెప్పాలే కానీ.. కల్పితాలు చెప్పవద్దన్నారు. ఇలా చేయడం ద్వారా విధి నిర్వహణలో మీకు తెలియకుండానే చిక్కులలో చిక్కుకుంటారన్నారు. ప్రస్తుత పరిస్థితులలో టెక్నాలజీని అందుపుచ్చుకోవటం చాలా ముఖ్యమన్నారు. టెక్నాలజీని ఉపయోగించటం వలన అనేక కేసులను ఇట్టే చేదించవచ్చు అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్న టెక్నాలజీని కూడా అందిపుచ్చుకొని ముందుకెళ్లాలని సూచించారు. తిరుపతికి తిరుమలకు దేశంలో ఓ ప్రత్యేకత ఉందని... అలాంటి తిరుమల, తిరుపతికి మీరు వచ్చి విధులు నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. తిరుపతి జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఎస్పీ గారు చేస్తున్న కార్యక్రమాల



గురించి ప్రొబేషనరీ సబ్ ఇన్స్పెక్టర్ లకు వివరించారు జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా విజిబుల్ పోలీస్ సింగ్, సీసీ కెమెరాలు ఎర్పాటు చేయడం వల్లన నేర నియంత్రణ, పార్కులో వృద్ధులతో ఇంట్రాక్ట్, పల్లెల్లో పల్లెనిద్ర కార్యక్రమం లో విద్యార్థులకు నీతి కథలు పుస్తకాలు పంపిణీ, గ్రామాలలో బహిరంగ ప్రదేశాలు శుభ్రం చేయడం, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే అలాంటి వారిపై తీసుకుంటున్న చర్యలు గురించి వివరించారు. అంటేకాకుండా మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మహిళా యాప్, మహిళా రక్షణ తీసుకుంటున్న భద్రత పై వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాత్మకంగా సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో పాటు డ్రోన్ కెమెరాల నిర్వహణ పై వివరించారు. డ్రోన్ కెమెరా వినియోగించడం ద్వారా పదిమంది చేయాల్సిన పనిని ఒక్క డ్రోన్ కెమెరాతోనే జరుతుందన్నారు... దిని వల్లన మ్యాన్ పవర్ సేవ్ అవుతుందన్నారు. తిరుపతినగరాన్ని మూడు జోన్లుగా విభజించి ఆకాశమార్గంలో పగలు, రాత్రి సమయాలలో డ్రోన్ కెమెరాలు నిఘా ఏర్పాటు చేశామన్నారు. డ్రోన్ కెమెరా వినియోగించడం ద్వారా అనేక అసాంఘిక కార్యక్రమాలకు చెక్ పెట్టామన్నారు. 36 మంది ఎస్ఐలకు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లో కేటాయించమన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో మంచి ఆఫీసర్లు ఉన్నారని మీరంతా క్రమశిక్షణగా విధులు నిర్వహించాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహించిన పొరపాటు పనులు చేసిన సహించే ప్రసక్తే లేదన్నారు.

## ఉద్యోగుల సమస్యలపై గళమెత్తిన ఏపీఎన్జీజీవో సంఘం నాయకులు



**చిత్తూరు,పెన్ పవర్,జులై 27**

ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం సాచివేత ధోరణి వీడి, చొరవగా పరిష్కార చర్యలు తీసుకోవాలని పలమనేరు ఏపీఎన్జీజీవో సంఘం అధ్యక్షుడు ఆనందబాబు డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చిత్తూరు ఎన్జీవోహోం నందు జిల్లా అధ్యక్షులు రాఘవులు అధ్యక్షతన నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో పలమనేరు ఎన్జీఓ సంఘం తరపున ఈ అంశాలు ప్రస్తావించారు. ప్రధానంగా కొత్త పీఆర్సీ కమీషన్ ఏర్పాటు,పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాల విడుదల,సరెండర్ లీవుల చెల్లింపు, బకాయిల చెల్లింపులు,మధ్యంతర భృతి ప్రకటించడం, ఇటీవల జరిగిన బదిలీల్లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు,వైద్య శాఖలో చేపట్టిన బదిలీలలో అవినీతి, అక్రమాలు,సంఘాన్ని సంస్థాగతంగా బలోపేతం చేయడం, ఎన్జీఓ సంచారం మాసపత్రిక చందా దారుల పెంపు తదితర అంశాలపై చర్చించారు. ఈ అంశాలన్నింటినీ రాష్ట్ర పరిశీలకులు వెంకటేశ్వర్లు మరియు నెల్లూరు జిల్లా అధ్యక్షులు చెంచలరావు దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి రాష్ట్ర సంఘం కృషి చేస్తుందని ఆయన హామీఇచ్చారు.ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గం,జిల్లా లోని అన్ని తాలూకాల నాయకులతో పాటు పలమనేరు నియోజకవర్గం తరపున జిల్లా ఎన్జీజీఓ సంఘం ఉపాధ్యక్షులు లక్ష్మీపతియాదవ్, కార్యదర్శి ఎం.జయమ్మ, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జి ఎస్ టి కట్టాలంటూ నోటీసులు.. శ్రీకాళహస్తిలో ఆవేదన

**శ్రీ కాళహస్తి పెన్ పవర్ జులై 27**



చిరు వ్యాపారులు జి ఎస్ టీ కట్టాలంటూ నోటీసులు ఇవ్వడం సమంజసం కాదంటూ శ్రీకాళహస్తిలో పలువురు తో తమ ఆవేదన పంచుకున్నారు. ఇటీవల కర్ణాటకలో పలువురుకి జి ఎస్ టీ అధికారులు నోటీసులు ఇవ్వడాన్ని వారు ప్రశ్నించారు. తమవి చిన్న చిన్న వ్యాపారాలని, వచ్చే ఆదాయంతో ఇళ్లే నెట్టుకురావాలా లేదా ట్యాక్సు కట్టాలా అన్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలే గానీ రోడ్డున పడేయొద్దని వేడుకున్నారు.

## విద్యార్థులను హింసిస్తే సహించను - ఎమ్మెల్యే డాక్టర్ పాశిం



**గూడూరు, పెన్ పవర్,జూలై 27:**

కోట మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాల లో పిఇటి మాస్టర్ చేసిన అనుచిత చర్యలపై ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ స్పందించారు.హాస్టల్‌కు వెళ్లి బాధిత బాలికలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గదర్శకులు కావాల్సిన సమయంలో కొంతమంది ఇలాంటి దారుణ చర్యలకు పాల్పడడం దురదృష్టకరమన్నారు. స్కూల్ యూనిఫార్మ్ వేయలేదనే కారణంతో ఎస్సీ బాలికల చేత గుంజిల్లుల తీయించిన ఘటన బాధాకరమని, ఇది ఎవరి పిల్లలకైనా జరిగితే తట్టుకోలేరని చెప్పారు. ఘటన జరిగిన వెంటనే కలెక్టర్, పోలీస్ అధికారులకు సమాచారం అందించడంతో పిఇటి మాస్టర్‌ను సస్పెండ్ చేశారని వెల్లడించారు. బాధితులకు సరైన వైద్యం అందేలా నాయకులు హాస్పిటల్ లో పరామర్శించారని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పేదలకు అండ - పాశిం అజెండ

**గూడూరు, పెన్ పవర్,జూలై 27**

విందూరు గ్రామంలోని గిరిజన కాలనీలో నివాసముండే ఏకోలు శివ అనే యువకుడు, చిన్నతనంలోనే తల్లి తండ్రులను కోల్పోయి తన తమ్ముడు, చెల్లిని పోషిస్తూ జీవనం సాగిస్తున్న పరిస్థితిని తెలుసుకొన్న గూడూరు శాసన సభ్యులు డా. పాశిం సునీల్ కుమార్ స్పందించి తక్షణమే తన వ్యక్తిగత సహాయకుడిని (పిఎ)ను ఆ కుటుంబ స్థితిగతులను పరిశీలించేందుకు పంపించారు. కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న శాసన సభ్యులు, టి.బి. వ్యాధితో బాధపడుతున్న శివ చెల్లెలను రెహబిలిటేషన్ సెంటర్‌కు తరలించి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. శివ తమ్ములను చెన్నూరు లోని ఎస్ టి గిరిజన బాలుర వసతి గృహ పాఠశాలలో చేర్పించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అంతేగాకుండా, వారు నివాసముంటున్న పూరి గుడిసెకు మరమ్మత్తులు చేయించి, ఆ కుటుంబానికి అవసరమైన బియ్యం మరియు ఇతర నిత్యావసరాలు అందజేశారు. శాసన సభ్యుల తక్షణ స్పందన స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. గిరిజన యువకుడి జీవన పోరాటానికి అండగా నిలిచిన శాసన సభ్యుల చర్య ప్రజా సంక్షేమానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచింది.





# సుపరిపాలలో తొలి అడుగు... ఇంటింటికి మన ప్రభుత్వ కార్యక్రమం...



**పెళ్లకూరు, పెన్ పవర్, జూలై 27**

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండల పరిధిలోని చెంబేడు, సి ఎన్ పేట, పునాబాక గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమం టిడిపి మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య



ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక శాసన సభ్యురాలు నెలవల విజయ శ్రీ ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్లి కరపత్రం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, పెన్షన్లు, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇలాంటి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారన్నారు. ఈ పథకాలన్నీ ప్రజలకు అందుతున్నాయా లేదా అని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా ప్రజలు కొన్ని సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. వాటన్నిటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వంలో పార్టీలతో సంబంధం లేకుండా తన మన బేధం లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, సిద్దుల నాయుడు, మల్లి రెడ్డి, మస్తాన్ రెడ్డి, హరి నాయుడు, సుమన్, ప్రసాద్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో పంచాయితీ కార్య దర్శి మృతి

**పెళ్లకూరు, పెన్ పవర్, జూలై 27**



పెళ్లకూరు మండల పరిధిలోని బంగారమ్మ పేట గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఎండి యాస్మిన్ అనారోగ్య కారణంగా ఆదివారం మృతి చెందింది. వివరాలు మేరకు ఆమె గత పదేళ్లుగా ఆ మండల పరిధిలోని చావాలి, పునాబాక గ్రామపంచాయతీల్లో పని చేసింది. నేడు బంగారమ్మ పేట పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తోంది. కొంత అనారోగ్య కారణంతో అకాల మరణం చెందింది. ఒక్క కుమారుడు ఉన్నాడు స్వగ్రామమైన నాయుడుపేట పట్టణంలో ఆదివారం జరిగిన అంత్యక్రియలకు ఎంపీడీవో ప్రమీలరాణి, సహచర సిబ్బంది హాజరై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మంచికి మారుపేరుగా, ప్రజా సేవకురాలిగా ప్రజల మన్ననలు పొందిన కార్యదర్శి యాస్మిన్ అకాల మరణం తీరని లోటుని సిబ్బందితోపాటు, గ్రామపంచాయతీ ప్రజలు, స్థానిక తెలుగుదేశం నాయకుడు నాగేంద్ర రెడ్డి ఆ కుటుంబానికి సానుభూతి సంతాపం తెలియజేశారు.

## వ్యక్తికి తీవ్ర గాయాలు

**సీతారాంపురం పెన్ పవర్‌డజూలై 27**

సీతారాంపురంమండలంలోని పెదనాగంపల్లి గ్రామం వద్ద ఆదివారం కుక్కలు అడ్డు రావడంతో మోటారు బైక్ పై నుంచి పడి చిన్నాగంపల్లెకు చెందిన మునగాల రమణారెడ్డి అనే వ్యక్తి గాయాలపాలయ్యాడు. స్థానికుల కథనం మేరకు సీతారాంపురం నుంచి తన కుమార్తెను మోటార్ బైకు పై ఎక్కించుకొని చిన్నాగంపల్లెకు బయలుదేరిన రమణారెడ్డి మార్గమధ్యంలోని పెదనాగంపల్లి వద్దకు వచ్చేసరికి వీధి కుక్కలు ఒకసారిగా అడ్డురావడంతో వాటిని తగిలి బైక్ నుంచి బోల్తా పడి గాయాల పాలయ్యాడు. ఆ వ్యక్తిని 108 వాహనంలో సీతారాంపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించారు. తర్వాత క్షతగాత్రున్ని మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకి తరలించారు.



# తాము కోరుకున్న కోరికలు తీరాలని...

### అమ్మవారు తమ బాధలు తీరుస్తారని భక్తులు ఇచ్చిన కోడి చీరలు కొన్ని మాయం...!



**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జూలై 27**

శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన శ్రీ ద్రౌపది సమేత శ్రీ ధర్మరాజుల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి ధ్వజారోహణ సందర్భంగా కోడికి భక్తులు చీరలు సమర్పించి తమ మొక్కలు తీర్చుకోవడం ఎప్పటి నుంచో వస్తున్న ఆనవాయితీ. ఇందులో భాగంగా ఇటీవల జరిగిన ధర్మరాజు స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు వందలాది మంది భక్తులు స్వామివారి కోడికి అందజేశారు. ఉత్సవాలు పూర్తయిన తదనంతరం వీటిని తిరిగి భక్తులు తీసుకుంటుంటారు వీటిని ఇంట్లో పెట్టుకొని పూజలు చేయడం చేస్తారు. ఉత్సవాల అనంతరం భక్తులు తమకు ఇచ్చిన రశిదులను ఇచ్చి కొడికి ఇచ్చిన చీరలు తీసుకోవడం జరుగుతుంది. భక్తులకు వారివారి చీరలను ఇవ్వడం కోసం ఆలయ సిబ్బందిచే చీరలను వేరు పరిచి భక్తులకు అందించడం జరుగుతుంది. అయితే ఇక్కడే ఆలయ సిబ్బంది తమ చేతి వాటం చుపారు. సుమారుగా పదహైదు చీరలు వరకు చోరి చేసినట్లు సమాచారం. కొడి చీరలు మాయమైన సమాచారం కోసం ఆలయ డిప్యూటీ ఇ..ఓ కృష్ణా రెడ్డి చరవాణిని సంప్రదించగా అందుబాటులోకి రాలేదు...దీనిపై ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం చర్యలు తీసుకుంటరోని వేచిచుడాల్సి ఉంది.